# అభివృద్ధా - విధ్వంసమా

మానవుడు ప్రగతి, అభివృద్ధి, సాధిస్తున్నాడని ఆనంద పడుతున్నాడు కాని మానవ వినాశనానికి మార్గం వేస్తున్నాడని తెలియడం లేదు. మానవుని కార్యాకలలపాల వలన ప్రతిరోజు ఒక జీవి, ఒక చెట్టు అంతరించిపోతున్నాయి, అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంది. ఫలితంగా కాలుష్యం పెరిగి అనేక జీవరాశులు అంతరించిపోతున్నాయి. అలాగే మానవుని జీవన మనుగడకు కూడా ముప్పు ఏర్పడుతుంది. కనుక ఈ తరుణంలో ప్రతి మానవునికి కనువిప్పు కలగాలి.

దేశం ప్రగతి సాధించాలన్న, ప్రతి పౌరుడు ఆరోగ్యంగా జీవించలన్న జీవ వైవిధ్యాం తప్పని సరి. ఆధునిక యుగంలో, పారిశ్రామిక అభివృద్ధి పేరుతో మనం, మన జీవవైవిద్యా వనరులను విధ్వాంసము చేస్తున్నాము. ప్రతి దేశానికి అభివృద్ధి అవసరమే కాని ప్రకృతి వనరులను, నాశనం చేస్తూ సాధించడం కాదు. అభివృద్ధి పేరుతో ప్రతిరోజు మనం వేలకోలది చాల సంవత్సరం నాటి పెద్ద పెద్ద వృక్షాలను నేలకు ఒరుగునట్లు చేస్తున్నాం. అదేవిధంగా డ్యామ్‌ల నిర్మాణం, రహదారుల నిర్మాణం, భవనాల నిర్మాణం, పరిశ్రమల స్థాపన పేరుతో దేవుడు మనకు ఇచ్చిన సహజ సంపదను మనం నాశనం చేస్తున్నాం. పై మానవుని దుశ్చచర్యల ఫలితంగా వాతవరణం నందు ఉండే ఆక్సిజన్ యొక్క శాతంను పూర్తిగా తగ్గిస్తున్నాం. ఈ ఆక్సిజన్ శాతం తగ్గడం వలన మనం మన రాబోయే తరాలకు ఇచ్చిన కనుక ఏమనగా ప్రతి ఒక్కరు ఒక ఆక్సిజన్ సిలిండర్ సహాయంతో జీవనం గడిపే రోజులు వస్తాయి.

వృక్షో రక్షతి : రక్షితహ: అనే భావంను మనం సహకారం చేయాలి. మనం అందరం కూడా అలాగే యువత, పిల్లలు అందరు కలిసిగట్టుగా శ్రమిస్తే మన ప్రకృతి వనరులను, సంపదను తిరిగి కాపాడుకోవచ్చును. అలాగే రహదారుల నిర్మాణంలో తొలగించిన వృక్షాల స్థానంలో తిరిగి రెట్టింపు మొక్కలను నాటుదాం. పారిశ్రామికుల పేరుతో పరిశ్రమలు స్థాపించి అడవులను తిరిగి పునరుద్దరణ చేద్దాం! జపాన్ వంటి దేశాలలో పాటిస్తున్నా పద్ధతులను నియమాలను మన దేశంలోను పాటిస్తే కాలుష్యంను నివరించవచ్చును. అలాగే ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఉష్ణోగ్రతలలో మార్పులకు, వేడి, ఎండ తీవ్రతలకు మొదలైన వాటికి కారణం కాలుష్యం. ప్రతి రోజు మన అందరి సమక్షంలో విద్యుత్‌శాఖ వారు పెద్ద వృక్షాలు, కొమ్మలను నరికి వేస్తున్నారు. దీనికి భూగర్భ విద్యుత్ తీగల ద్వారా గృహాలకు కరెంట్ తీసుకుంటే ఈ విధ్వాంసం జరగకుండా, వృక్షాలను కాపాడుకోవచ్చును. అలాగే కాలుష్యం అను భయంకర రాక్షసి కోరాల నుండి బయట పడాలి అంటే చిన్నచిన్న కార్యాక్రమాలు అనగా ప్రతి నాగంలో ఒకరోజు చెట్లును నాటాలి. ఇది బడి పిల్లలు, కాలేజి విద్యార్థులు, అధికారులు, ముఖ్యమంత్రులు, రాష్ట్రమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి మరియు దేశాధ్యాక్షుడు అందరు కూడా ఈ మహోన్నతమైన పని చేస్తే తిరిగి మన పాతరోజులు అనగా కాలుష్యం లేని దేశంగా అభివృద్ధి సాధించవచ్చును.

కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నూతనమైన పద్ధతులను ప్రవేశ పెట్టవలెను. "ఈ వన మహోత్సవం"లో పిల్లలు, విద్యార్థులు, అధ్యాపకులు, NGOS, స్వచ్ఛంద సంస్థలు పాల్గోని మొక్కలను నాటే కార్యక్రమం మొదలు పెట్టాలి. మొక్కలను నాటినంత మాత్రమే సరిపోదు, వాటిని సంరక్షించే భాధ్యతను స్వీకరించవలెను. "ఇంటింటా చెట్లు దేశ ప్రగతికి మెట్లు".

ఈ భాగంగా ఉస్మానియ కళాశాల వృక్షశాస్త్ర ప్రధానోపాధ్యాయుడు **"డా॥ ఖలీల్ బాషా"** గారి ఒక చిన్న ప్రయత్నం. ఈ శిర్షికను చదివి మనం అందరం కూడా చెట్లును నాటుదాము, దేశాభివృద్ధికి తోడ్పడుదాము.



**డా. యస్. ఖలీల్ బాషా**
డిపార్ట్‌మెంట్ ఆఫ్ బాటనీ
ఉస్మానియా కాలేజి (ఎ), కర్నూలు

# ప్రకృతి పల్లె అందం

కె. గోపాల్
యమ్.ఎ తెలుగు,
ద్వితీయ సంవత్సరం.

1. చిగురించిన చిరు కొమ్మల మది,నుండి
చిలకరించిన సప్త వర్ణాల కాంతి నుండి
విరబూసిన పసిడి రేకుల పుష్పమా
వికసించు వాలుజడలో ఓ ప్రకృతి అందమా!

2. వర్షించన నీలి మేఘమా
ఇది నీకు న్యాయమా
మాతో దోబుచులాడుట భావ్యమా
వరుణుని కరుణించుమని కోరుమా
మా మొర ఆలకించుమని వేడుమా
మా నీటి వ్యధలను తీర్చ నీ పన్నీటి
వర్షపు జల్లులను కురుపించుమా!

3. అందం కొవ్వొత్తిలాంటిది
ప్రేమ దీపం వంటిది
అది ఆరకుండా
కాపాడేది స్నేహం!

4. పల్లె అంటే అందం పచ్చని పంట పొలాలు
కల్మషం లేని మనుష్యలు  ఏటి గట్టు వెంట జానపదాలు
బడిలో నేర్చిన జీవిత పాఠాలు
బాబాయ్,పిన్ని,వదిన,అన్న య్య అనే
అప్యాయపు పిలుపులు
అమ్మ నాన్నంటే భయం,గౌరవం
అన్నింటి కంటే మించి
తేట తెలుగు సాంప్రదాయాలు!

5. అద్భుతం జరగడం కోసం
ఎదురుచూడకు
నీకే అద్భుతాన్ని సృష్టించే
శక్తి ఉందన్ని  మరవకు !

# ఆత్మ ధైర్యం

సి.చంద్రలేఖ
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

నీ అద్దం
నిన్ను ప్రశ్నించక ముందే సమాధానం
తెలుసుకో
నీ నీడ నిన్ను వదిలేయక ముందే
వెలుగులోకి వచ్చేయి.
మళ్ళీ చెప్తున్న
కన్నీళ్ళు కారిస్తే కాదు
చెమట చుక్కను చిందిస్తేనే చరిత్రను
రాయ గలవని తెలుసుకో
చదివితే ఇవి పదాలు మాత్రమే
ఆచరిస్తే
అస్త్రాలు – చందు



పేరు : **ఎ. ప్రభావతి**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# కమ్యూనికేషన్ టెక్నిక్స్

## కమ్యూనికేషన్ టెక్నిక్స్

ఈనాటి సమాజంలో ఏ వ్యక్తి రాణించాలన్నా 9సి కమ్యూనికేషన్స్‌కి పెద్దపీట వేయకతప్పదు. ఈ సంస్థకి ఆర్థికంగా వనరులు ఆ సంస్థ వెనుక రాజకీయ బలమున్న పెద్ద మనుషులున్నా సంస్థలో జరిగే కమ్యూనికేషన్స్ సరిగ్గా లేకపోతే అదికుప్పకులుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పేరు ప్రతిష్టలున్న కొన్ని సంస్థలలు, తమ మార్కెట్ సిబ్బందికి కమ్యూనికేషన్స్‌లో తగిన శిక్షణ ఇవ్వకపోవటం వలన మూతబడ్డాయి. అదే విధంగా కొన్ని విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, కమ్యూనికేషన్‌గా రంగాన్ని నిర్లక్ష్యం చేసినందువలన కనుమరుగయ్యాయి.

ఒక సంస్థ విజయం సాధించినపుడు సమాజంలో బాధ్యత పెరుగుతుంది. ఆ సమాయంలో కమ్యూనికేషన్స్ అవసరం కూడా పెరుగుతుంది. కారణమేమంటే ఆ సంస్థ విజయాన్ని సహించలేని వారుంటారు. వారు చేసే మంచి పనులను చూసి అసూయచెందే వారుంటారు. వారందరికి ఒక కంట కని పెట్టాలి. అటువంటి మరి సమాచారాన్ని తెలుసుకుంటూ ఉండాలి. తగిన సమయంలో తగిన విధంగా పాఠం చెప్పాలి. ఉదాహరణకి ఒక అధికారి లేదా నాయకుడు చక్కని పాలన అందిస్తున్నాడు. అది అందరికి నచ్చాడు. ముఖ్యంగా ప్రత్యర్థులకు అదినచ్చదు. ఏదో ఒక రకంగా ఆయన స్థానాన్ని కదిలించాలనుకుంటారు. అటువంటి సమయంలో అతి గుర్తించి కట్టుదిట్టమైన కమ్యూనికేషన్ పద్ధతిపై అవగాహన ఉండాలి. దీన్ని బట్టి అతను తగిన విధంగా చర్యలు చేపట్టవచ్చు.

కట్టుదిట్టమైన కమ్యూనికేషన్స్ "9"సి టెక్నిక్ అనే పద్ధతి ఉంది. "అమెరికన్ మేనేజ్‌మెంట్" "అసోసియేషన్" వారు తమ సభ్యుల కొరకు ఇది రూపొందించారు. వాణిజ్య సంస్థలు ఉపయోగిస్తున్నాయి. ప్రతి శాఖకు ఇది చాలా అవసరం.

**1. Cause (కారణం):-** ఒక విషయంలో "సమాచార సేకరణ" తీసేటప్పుడు తగిన కారణం ఉండాలి.

**Ex:-** ఒక కాలేజిలో మాదక ద్రవ్యల మటక జరుగుతుందని తెలిసినపుడు అధ్యాపకులు దానికి సంబంధించిన సమాచారం సేకరించాలి.

**2. Capacity (అర్హత):-** కమ్యూనికేషన్‌లో ఇది చాలా ముఖ్యమైనవి. "ఎవరు ఎవరికి సమాచారం" అందజేయాలి? సహజంగా "పైమీరు" క్రింది వారికి చెప్పాలి. అంటారు. అది నిజమే. కాని "క్రింది మీరు కూడా పై వారికి" చెప్పినవి కొన్ని సందర్భాల్లో వినాలి. కొన్ని శాఖలలో శక్తివంతమైన సమాచారం క్రిందది స్థాయివారే సేకరిస్తుంటారు. మీరు పై వారికి చెప్పకపపోయినా, చెప్పిన పైవారు వినకపోయినా, పట్టించుకోకపోయిన సంస్థకు నష్టం వాటిల్లుతుంది.

**Ex:-** ఒక పాఠశాలలో టీచరు చెప్తున్న పాఠాలు అర్థం కానపుడు, స్టూడెంట్ మాత్రమే అది చెప్పగలుగుతాడు. అతడు టీచర్‌కి "టీచర్ హెడ్‌మాస్టర్‌కి", అతడు చైర్‌మన్‌కి" చెప్పాలి చైర్‌మెన్ తగిన నిర్ణయం తీసుకొని, క్రిందికి అదేశాలు ఇవ్వాలి.

**3. Context (విషయం):-** ఇది కమ్యూనికేషన్స్‌కి "గుండెలాంటిది" మీరు అందించే సమాచారంలో విషయం ఉండాలి. ఎదుటి వ్యక్తికి పనికి వచ్చే సమాచారం ఉండాలి. అసలు ఏం జరిగింది. ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది వంటి విషయాలలో పాటు పరిష్కారం ఏమిటి? వంటి సూచనలు అందించగలగాలి. అలా అందించగలిగే విధంగా ప్రతి వ్యక్తి తనకుతాను శిక్షణనిచ్చుకోవాలి. కొన్ని సంస్థల్లో క్రింది స్థాయి ఉద్యోగులు, తమపై అధికార్లకు చక్కని సమాచారం అందించి వారి స్థాయికి

పెంచుకుంటారు. మరికొంత మంది తప్పుడు సమాచారం ఇచ్చి పరువు తీస్తారు.

**Ex:-** రిపబ్లిక్‌డే ప్రసంగానికి వెళ్లినప్పుడు భారతస్వాతంత్ర్యం సమాచారం చెప్పాలి. అంతేతప్ప చెరుకుతోటలో చేడను గురించి కాదు.

**5. Channel (మార్గం):-** ఒక విషయం తెప్పటానికి ఒక పద్ధతి, మార్గం ఉంటాయి. ఎవరు ఎవరికి చెప్పాలి? అనేది చాలా ముఖ్యం. ఒక అట్టడుగు స్థాయి ఉద్యోగి తన సమస్యను డైరెక్టుగా ముఖ్యమంత్రికి చెప్పకుండదు. ముందు తన పై స్థాయి ఉద్యోగికి చెప్పాలి. దానికి అతను తగిన విచారణ చేసి ఆపై అధికారికి పంపాలి. ఆ పైన ... ఆపైన వారికి అలా ఉండటం వలన సమాచారం పద్ధతిలో చేరుతుంది. అలా కాకుండా పక్కదారిలో, అడ్డదారిలో ప్రయత్నిస్తే మొత్తానికే మోసం జరగవచ్చు.

**6. Clarity (స్పష్టత):-** తెలియచేసే విషయంలో "స్పష్టత" చాలా అవసరం. చిన్న చిన్న పదాలలో అవతలి వ్యక్తికి, అర్థమయ్యే బాషలో ఉండాలి. ఇక్కడ బాషా పాండిత్యం అవసరం లేదు. క్లిష్టమైన పదాలు వాడకుడదు. చెప్పే విషయంలో సారునం స్పష్టంగా ఉండాలి. ఏమిటి? ఎవరు? ఎందుకు? అనే వివరులు ఖచ్చితంగా ఉండాలి. అప్పుడుపై అధికారులు ఎప్పుడు? ఎలా అనేవి ఆలోచించగలరు.

**7. Cooperation (సహకారం):-** సమాచార పరంపరలో ఇది "వెన్నెముకలాంటిది" సమాచారంలో కట్టుకథలు, ఉదా:- గానులు ఉండకూడదు. ఒక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సంస్థ అభివృద్ధికై పాటు పడుతున్నప్పుడు "ఒకరినొకరు" నమ్మాలి. ఒకరి నుండి మరొకరికి అందించే సమాచారంలో నిజాయితి ఉండాలి. ఇతరులకు పేరు వస్తుందని తప్పుడు సమాచారం అందించకూడదు. దాని వలన చివరకు సంస్థ అప్రతిష్టపాలు కాకతప్పదు.

**8. Credibility (విశ్వసనీయత):-** మీరు అందచేసే సమాచారంలో "నిబద్ధత" చాలా అవసరం. లేదా ఎదుటివారు నమ్మరు. చిన్నతనంలో "నాన్న.....పులి" కథ వినే ఉంటారు. ఒక రైతు అడవిలో కట్టెలు కొట్టుకుంటూ పనిచేసుకుంటుండగా, దగ్గర్లో ఆడుకుంటున్న పదేళ్ల కొడుకు తండ్రిని తమాషా పట్టించటానికి "నాన్న......పులి, నాన్నా పులి...."ని అరుస్తాడు. అది విన్న తండ్రి పరుగుపరువున గొడ్డలి తీసుకుని వస్తాడు. అప్పుడు కొడుకు నవ్వుతూ ఊరికే అన్నాను" అన్నాట్ల అమ్మాయ్యా! అని తండ్రి మళ్లి పనిలోకి వెళ్లాడు. ఇలా రెండు సార్లు చేశాడు. తండ్రి వచ్చివెళ్ళుడు. ముడవసారి నిజంగా పులి వచ్చింది. "నాన్ను పులి". అన్నాడు కొడుకు సరదుగా అన్నాడని తండ్రి తన పని తీసుకుంటూ ఉండిపోయాడు. చివరకు ఆ పులి పిల్లవాడిని తిని చక్కా పాయింది. కాబట్టి మీరు అందించే సమాచారంలో నిబద్ధత అవసరం.

**9. Commonsense (ఇంగిత జ్ఞానం):-** ఇది అఖరి పాయింట్ అయినా అతి ముఖ్యమైనది. మీరు పనిచేసే సంస్థకు సంబందించిన సమాచారం మీకు బాగా తెలిసుండాలి. మీరు పను చేసే సెక్షన్ తప్ప మిగతా వాటి గురించి తెలియదు. అంటే బవుండదు. బయటి వ్యక్తులు నన్ను నా శాఖలో ఫలానా పని గురించి అడిగినపుడు "ఏమో" మీకు తెలియదు. అన్నాననుకొండి. లేదా, పలానా సెక్షన్ ఎవరు చూస్తున్నారు.? అని అడిగారనుకొండి, "నాకేం తెలుసు, నా గొడవేదో నాది". అన్నాననుకొండి - బువుండదు. కొన్ని శాఖాల్లో పని చేసే వారికి అక్కౌంటబిలిటి ఉండాలి. అది అవసరం అప్పుడే మనం చక్కని కమ్యూనికేషన్స్ కాగలుగుతాం.




పేరు : **బి. పార్వతి**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు


అంశం :

# మహత్మ గాంధీ

- భారతదేశంలో మహత్మా గాంధీ దేశం మొత్తం తిరుగుతూ ప్రజలను వాళ్ళ పరిస్థితులను అవసరాలను అర్థం చేసుకుంటూ మొదటి సంవత్సరం గడిపాడు.
- మహత్మా గాంధీ కాంగ్రెసులా ఏ వర్గంలా చేరకుండా సొంతంగా రాజకీయ కార్య క్రమాలను రూపొందించుకొన్నాడు. జాతీయ రాజకీయాలలో తనకంటూ ఒక స్థానం ఏర్పరచుకున్నాడు.

**మరణం:-** 1948 జనవరి 30న ఢిల్లిలో హత్యకు గురయ్యారు.

**బిరుదులు:-** జాతిపిత (సుభాష్ చంద్రబోస్ ఇచ్చాడు) మహత్మ (రవింద్రనాథ్ ఠాగూర్ ఇచ్చాడు) బాపూజీ (జవహర్ లాల్ నెహ్రూ ఇచ్చాడు)

కైజర్-ఇ-హింద్ (హిందూస్థాన్ చక్రవర్తి) బ్రిటిష్ వారు ఇచ్చారు.

**వార్తాపత్రికలు:-** యంగ్ ఇండియా, హరిజన్, నవజీవన్ ఇండియన్ ఒపీనియన్ (దక్షిణాఫ్రికాలో)

**పుస్తకాలు:-** The Story of My Experiments with truth.

(గుజరాత్ భాషలో రాశాడు)

Conquest of Self (ఆత్మకథ)

Hind Swaraj (స్వరాజ్)

**సంస్థలు:-** సబర్మతి (గుజరాత్) వార్ధా, నివేదిత ఆశ్రయాలు (మహరాష్ట్ర)

All India Spinners Association- All India Depressed Class Association

**ఇతర అంశాలు:-**

- 1888లో ఇంగ్లాండ్ వెళ్లి "బారిస్టర్" పట్టా పొంది స్వదేశం తిరిగి వచ్చాడు.
- దాడే అబ్దుల్లా యొక్క వ్యాపార సమస్యలను పరిష్కరించడానికి గాంధీ 1893 సంవత్సరం దక్షిణఫ్రికాలోని నాటాల్‌కు వెళ్లాడు.
- దక్షిణాఫ్రికాలో నాటాల్ ఇండియన్ కాంగ్రెస్ అనే శాశ్వత రాజకీయ సంస్థను ఎర్పరిచారు.
- దక్షిణాఫ్రికాలో ట్రాన్స్‌వాల్‌లోని భారతీయులకు మద్ధతుగా గాంధీ మొట్టమొదటగా తన నూతన రాజకీయ అస్త్రం అయిన సత్యాగ్రహంను ఉపయోగించాడు సత్యాగ్రహం అనగా శాంతియుత ప్రతిఘటన అని గాంధిజీ నిర్వచించాడు.
- హింసకన్నా అహింస పరమోత్కృష్టమైనది శిక్షించడం కన్నా క్షమించడం ధైర్యవంతుల లక్షణం అని గాంధీజీ పేర్కొన్నారు.
- 1920 ఆగస్టు 1న గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- 1942 ఆగస్టు 3న బాంబేలోని గవాలియా ట్యాంక్ నుండి క్విట్ ఇండియా ఉద్యమం ఉంటారు.
- 1944 రాజాజి ప్రణాళిక గాంధీజీ ఈ ప్రణాళికకు మద్దతు ప్రకటించాడు.

గాంధీజీ దాడే అబ్దుల్లా యొక్క వ్యాపారంలో చట్టపరమైన సమస్యలను పరిష్కరించుటకై ఒక సంవత్సరం కాంట్రాక్టు పైన 1893లో దక్షిణాఫ్రికాకు చేరుకున్నాడు.

దర్బన్ నుండి జోహన్‌బర్గ్ మీదుగా (బిటో రిమా (ప్రస్తుతం ష్వానే) వెళ్లుటకు గాంధీజీ ఫస్ట్‌క్లాస్ రిజర్వేషన్ చేయించుకున్నాడు. Standarton అనే ప్రాంతం చేరినపుడు ఆంగ్లేయులు గాంధీజీని ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ నుండి బయటకు నెట్టివేశారు. ఆ రోజు రాత్రి గాంధీజీ దగ్గరలో ఉన్న St.Peter Maritzbery రైల్వేస్టేషన్ గడిపాడు.

దక్షిణాఫ్రికాలో ఉన్న జాతి వివక్షతను ముసిన గాంధీజీ ఒక సంవత్సరానికి బదులు 22 సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో ఉండిపోయాడు.

దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఉద్యమాన్ని 2 దశలుగా విభజించవచ్చును.

1. 1893-1906 మొదటి దశ

2. 1906-1915 రెండవ దశ

**మొదటి దశ** (మితవాద దశ): ఈ దశలో గాంధీజీ బ్రిటీషు వారికి పిటిషన్లను పంపేవాడు ఈ దశలోనే ఇండియన్ ఒపీనియన్ అనే పత్రికను, 1894లో నాటల్ ఇండియన్ కాంగ్రెస్ (జాతియ)ను స్థాపించాడు.

**రెండవ దశ** (ప్రతిఘటన దశ): 1906లో బ్రిటీష్ దక్షిణాఫ్రికా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టమును ప్రవేశపెట్టింది. దీని ప్రకారం దక్షిణాఫ్రికాలోని ప్రతి ఆసియావాసి తన వేలి ముద్రలో ఒక సర్టిఫికేట్‌ను పొందాలి. ఈ సర్టిఫికెట్‌లో తన వ్యక్తిగత సమాచారం ఉంటుంది. దీనికి వ్యతిరేకంగా గాంధీజీ మొట్టమొదటిసారిగా 1906లో సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు.

గాంధీజీ దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహాల కుటుంబాల కొరకు ఫినిక్స్ కాలనీ 1 టాల్‌స్టాల్ ఫార్మ్‌ను ట్రాన్స్‌వాల్‌లో ఏర్పాటు చేశాడు.

దక్షిణాఫ్రికాలో గాంధీజీని 'భాయ్' అని పిలిచేవారు. తర్వాత ఈ రిజిస్ట్రేషన్ చట్టం వెనుకకు తీసుకోబడింది. 1913లో బ్రిటీష్ దక్షిణాఫ్రికాతో ప్రభుత్వం రెండు చట్టలను ప్రవేశపెట్టింది. అవి

1) క్రిస్టియనేతర తరహాలో జరిగిన వివాహాలు రద్దు అవుతాయి.

2) సరైన పత్రాలు లేకుండా దక్షిణాఫ్రికాలో ప్రవేశించిన ఆసియావాసులకై 3 పౌండ్లు పన్ను విధించాడు.

ఈ చట్టాలకు వ్యతిరేకంగా 1913లో గాంధీజీ 2వ సారి సత్యాగ్రహాన్ని చేపట్టాడు. అప్పటి బ్రిటిష్ దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్ స్మట్స్‌చే గాంధీజీ అరెస్ట్ చేయబడ్డాడు.

1914లో రిలీఫ్ చట్టంతోపై చట్టాలు విరమించబడ్డాయి. ఇది బ్రహ్మాండమైన విజయం. దక్షిణాఫ్రికాలోని భారతీయులకు గాంధీ ఏకైక నియుక్తుడయ్యాడు. గాంధీ సత్యాగ్రహం అనగా రాతియుత ప్రతిఘటన'గా నిర్వచించాడు. అహింసా విధానం సత్యాగ్రహ ఉద్యమానికి మూలం.

'హింస కన్నా అహింస పరమోత్కృష్టమైనది. శిక్షించడం కన్నా క్షమించడం ధైర్యవంతులలు లక్షణం' అని గాంధీజీ పలికాడు.

1915లో స్మట్స్ గాంధీజీని విడుదల చేశాడు.

1915 జనవరి 9వ తేదీన గాంధీజీ భారత్‌కు చేరుకున్నాడు.

**హక్కులు - బాధ్యతలు :**

మనం బ్రతుకుతూ ఇతరులనుకూడా బ్రతకనివ్వాలి లివ్ అండ్ లెట్ ఆదర్స్ లివ్ అనేది అగ్లసామేత మన మన వార్కుల్ని అనుభవించి బాధ్యతల్ని నిర్వర్తించాలి ఈ జ్ఞానాన్ని కలిగి ప్రవర్తించడం జరగింది.

**పశ్చాత్తాపం :**

తప్పును తెలిసికోవడం తప్పును ఒప్పుకోవడం తప్పును సరిదిద్దుకోవడం, తప్పుపచేసినందుకు పశ్చాత్తపడడం అన్నవి వ్యక్తిత్వ వికాసానికి మెరుగులు దిద్దుతాయి.

**తక్కువ తీసుకో, ఎక్కువ ఇవ్వు:**

సమాజంలో నుంచి మనం తక్కు తీసుకొని సమాజానికి మనం ఎక్కువ ఇవ్వాలి ఈ తత్వాన్ని జిర్ణించుకొన్న వ్యక్తిది వికసించిన వ్యక్తిత్వం అవుతుంది.



పేరు : **జి. రేణుక**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# భాషా లక్షణాలు

## భాషా లక్షణాలు

**పరిచయం :-**

భాష ఎప్పుడెచ్చట ఉత్పన్నమైందనే విషయంలో సరైన ఆధారాలు లేవు. భాషాశాస్త్రంలో ఈ విషయాన్ని గూర్చి జరిగినన్ని పరిశోధనలు వాదోపవాదాలు మరి ఏ విషయంలోనూ జరగలేదు. వచ్చిన వాదాలన్ని కేవలం ఊహలతో కూడినవి మాత్రమే. అందుచేతనే భాషాశాస్త్రంలో వచ్చిన వాదాలు ఎక్కువమంది భాషావేత్తలకు అంగీకారం కాలేదు. కాబట్టి ఈ సమస్య, సమస్యగానే మిగిలిపోయింది.

**భాష లక్షణాలు :-**

మానవ జాతి తనకు సన్నిహితమైన చింపాజీ, గిబ్బన్ల వంటి కోతిజాతుల నుండి కోటి, కోటెన్నర సంవత్సరాలకీ ముందే విడిపోయిందని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. అయితే భాష ఇంచుమించు ఒక వేల సంవత్సరాల క్రితం మాత్రమే పుట్టి ఉండవచ్చు. ఈ మధ్య కాలంలో మానవుల మెదడు పరిమాణం పెరిగి ఒక తరాన్నించి మరో తరానికి మొదట సంస్కృతీ, తర్వాత భాష ప్రసరించడం మొదలై ఉండవచ్చు. మానవునికి అన్నపానాదువలె ముఖ్యం సంభాషణ మాట్లాడుకోవడానికి ముఖ్య విషయాలు లేనప్పుడు కూడా మనం వాతావరణం పరిసరాలు మొదలైన ముఖ్యంకాని విషయాల గూర్చి మాట్లాడుతాం దిన్ని బట్టి మానవ జీవినంలో సంభాషణకున్న ప్రాముఖ్యం ఏమిటో మనం గమనించవచ్చు.

భాషలో ప్రధానంగా కొన్ని లక్షణాలు ఉన్నాట్లు భాషా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

1. నిర్మాణద్వైవిధ్యం　　2. ఉత్పాదన శక్తి

3. శబ్దార్థ సంబంధ శక్తి　　4. ప్రత్యేకత　　5. ప్రేరణ దూరత

**1. నిర్మాణ ద్వైవిధ్యం :-**

మానవ భాషలో వర్ణాల నిర్మాణ క్రమం ఉంది. మానవ భాషలో రెండు పద్ధతులు ఉన్నాయి. ఒకటి కొన్ని రకాల ధ్వనులు కలిసి ఒక పదంగా ఏర్పడడం. రెండు కొన్ని పదాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడం. ఈ రెండు పద్ధతులలు ప్రపంచంలోని అన్ని భాషల్లోనూ ఉన్నాయి. ప్రతి భాషలోనూ పదాలు క్రమపద్ధతిలో కలిసి వాక్యనిర్మాణం జరుగుతుంది. ఒకటి వార్ణాత్మ వ్యవస్థ రెండు వ్యాకరణ వ్యవస్థ విటినే ద్వైవిధ్య నిర్మాణం అని అంటారు.

**2. ఉత్పాదన శక్తి :-**

మానవుడు పదాల్ని ఉపయోగించి వ్యాక్యాల్ని నిర్మిస్తాడు. ఈ వ్యాక్యాల నిర్మాణం ఒకప్పుడు తెలిసిచెస్తారు. మరోసారి తెలియకుం,డా చెస్తారు. చిన్నపిల్లలు వాక్యనిర్మాణం ఇలాగే ఉంటుంది. చిన్న పిల్లలు భాష నేర్చుకోవటం ఈ శక్తివల్లే సాధ్యమవుతుందని భాషావేత్తలు చెబుతున్నారు. భాషా సముపార్జన తర్వాత ఒక వ్యక్తి అంతకు పూర్వంఎప్పుడూ వినని తానెప్పుడు మాట్లాడని వాక్యాన్ని కూడా నిర్మించగలడు. అంతేకాదు అతని వాక్యాన్ని శ్రోతలుపూర్తిగా అర్థం చేసుకోగలరు కూడా. ఈ నూతన వాక్యాల నిర్మాణానికి కారణం సామ్యం అనే విషయం మన అందరికీ తెలిసిందే.

**3. శబ్దార్థసంబంధ శక్తి:-**

ప్రతి భాషలోనూ పదాలు ఉంటాయి. ఈ పదాలకు అర్థాలు ఉంటాయి. ఈ పదానికి అర్థం ఇది అనే సంకేతం ఒక్కొక్క భాషా సముదాం ఏర్పరచుకుంది. మానవ భాషా ధ్వనుల సమాహారానికి

అర్థానికి ఉన్న సంబంధం ఉంది. ఈ మానవ భాషాధ్వనుల సమాహారానికి అర్థానికి ఉన్న సంబంధం పూర్తిగా శబ్దార్థ సంబంధ శక్తితో కూడింది. నోరు అంటే కన్ను అనే అర్థం ఎందుకు రాలేదు? పన్ను అంటే గుండె అనే అర్థం ఎందుకు కాకూడదు? ఇలాంటి ప్రశ్నల పరంపరకు సరైన సమాధానం ఒక్కటే. శబ్దార్థ సంకేతం కేవలం స్వచ్ఛందతతో కూడికొనినదని చెప్పడమే. వైయంకరణలు "శక్తంపదయ్" అని అన్నారు. అంటే శక్తి కలది పదం సంకేతమైన శక్తియే కారణం అని కొందరు భాషావేత్తలు అభిప్రాయపడ్డారు. అయితే ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు మాత్రం మానవ సంకేత శబ్దశక్తి కరణామని నొక్కి వక్కాణించారు.

**4. ప్రత్యేకత :-**

వార్తా ప్రసారంలో ప్రేరణ, ప్రతిక్రియ రెండూ ఉంటాయి. ఈ రెండింటకి దగ్గర సంబంధం ఉంది.
ఉదా:- వడ్డన జరుగుతుండగా వంట ఇంటిలోకి వెళ్ళి కూర్చుంటా. ఈ రెండూ క్రియలకు సహజ సంబంధం ఉంది. కాబట్టి వార్తా ప్రసారంలో ప్రత్యేకత లేదు. కాని వడ్డించేస్తున్నాం రండి అని గృహిణి చేసే ధ్వనులకు మనం వంట ఇంటిలోకి వెళ్లడం అప్రతి క్రియ సహజసిద్దమైంది. వీటి మధ్య సంబంధం కృత్రిమమైన శబ్దార్థ సంబంధశక్తి వల్ల వచ్చింది. గృహిణి వాడిన భాష తెలియని వారు ఈ మాటాలు విన్నా దానికి తగిన ప్రతిక్రియ చేయలేరు.

**5. ప్రేరణ దూరత :-**

మానవుడు తన భావాల్ని వ్యక్తం చేయడానికి మాటలాడతాడు. మనిషి వర్తమాన సంఘటనల గూర్చేకాక భూతభవిష్యత కాలం గూర్చి కూడా మాట్లాడుతాడు. మనిషి వర్తమాన సంఘటనల గూర్చేకాక భూత భవిష్యత కాలం గూర్చి కూడా మాట్లాడుతాడు. పశుపక్ష్యదుల్లో ధ్వనుల మనోవికారాలు కలిగేటప్పుపడు మాత్రమే వస్తాయి. మానవులకు జంతువులకు వుండే భేదం కూడా ఇదే.

వంశపారంపర్యంగా జీన్స్ ద్వారా సంక్రమిస్తుంది. పూర్వం భాష పరిసరాల ప్రభావం వల్ల కలిగేవని భావించేవారు. ఆధునిక భాషావేత్తలు భాషావ్యవస్థ వంశపారం పర్యంగా జీన్స్ ద్వారా సంక్రమిస్తుందని నిర్ధారించారు. ఒ. సాంస్కృతికంగా అధ్యయనం ద్వారా సంక్రమిస్తుంది. మానవుల భాషల్ని చక్కగా భాషావేత్తలు విశ్లేషించి మానవ భాషా లక్షణాల్ని చెప్పారు.



పేరు : **యస్. హరిత**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# వ్యక్తిత్వ వికాసం

## వ్యక్తిత్వ వికాస ప్రాముఖ్యత :-

మనిషి వ్యక్తిత్వమే. అతడి చిరునామా వ్యక్తి. వ్యక్తిత్వం వ్యక్తిత్వవికాసం అనే మూడు పదాలు ఉన్నాయి. పుట్టిన ప్రతిమనిషి ఒకవ్యక్తి. ప్రతిమనిషికి ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఆ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసికొంటే మనిషి అవుతాడు.

**వ్యక్తిత్వ వికాసం :-**

వ్యక్తిత్వం అంటే వ్యక్తియొక్క స్వభావం, శిశువు పుట్టిన తర్వాత తన యింటినుండి, పరిసరాలనుండి తనకు సంక్రమించిన లక్షణాలను తన ప్రయత్నం ద్వారా మరికొన్ని విశిష్టలక్షణాలను సంపాదించుకొని వాటిని సమన్వయం చేసికొన్న మూర్తిమత్వమే 'వ్యక్తిత్వం' వ్యక్తిత్వం అంటే. వ్యక్తి సమూహం పట్ల ప్రతిస్పందించే తీరు. మనచుట్టూ ఉన్న సమాజంతో మనం ఏర్పరచుకొనే ఆరోగ్యకరమైన సంబంధమే మన వ్యక్తిత్వం. సాటివ్యక్తులపట్ల మన ప్రవర్తనే మన వ్యక్తిత్వం భిన& సామాజికరంగాల్లోని మనుష్యులపట్ల మనం ప్రవర్తించే తీరు మన వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వం నిరంతరం వికాసం పొందాలి. మనిషి ఎదిగేకొద్దీ అతడిలోని చెడ్డగుణాల శాతం తగ్గి, అతడు మంచి గుణాలరాశిగా నిలబడాలి. ఇదే వ్యక్తిత్వ వికాసం. వ్యక్తిత్వానికి కుల మత ధనాలకూ సంబంధం లేదు.

**సమాజంలో బ్రతకడం :-**

వ్యక్తి సమాజంలో బ్రతకడంలో ఎలా? అన్నది. వ్యక్తిత్వ వికాసంలోని మొదటి అంశం. సమాజంలోని పెక్కుమంది వ్యక్తులతో కలసి తాను జివించడ. వ్యక్తిత్వ వికాసంలో మొదటి మెట్టు. స్నేహంతో, ఇతరుల మనస్తత్వాలతో సర్దుకుంటూ సామరస్యంగా బతకడం. గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం.

**సవాళ్లను ఎదుర్కోడం :-** జీవితం సవాళ్లమయం, సవాళ్లను ఎదుర్కోడం వాటిని పరిష్కరించుకోడం. గొప్ప వ్యక్తిత్వం సవాళ్లకు భయపడి పారిపోరాదు. "చెట్టపట్టాల్ పట్టుకొని దేశస్థులంతా నడవవలెనోయ్" అనే జ్ఞానం కల్గియుండడం. గొప్ప వ్యక్తిత్వం సాటి వ్యక్తులపట్ల మన ప్రవర్తనే మన వ్యక్తిత్వం. భిన్న సామాజికరంగాల్లోని మనుష్యులపట్ల మనం ప్రవర్తించే తీరు మన వ్యక్తిత్వం ఈ వ్యక్తిత్వం నిరంతరం వికాసం పొందాలి.

**సమయపాలన :-** పోయిన ప్రాణాన్ని కాలాన్ని తిరిగి పొందలేము. కాలం విలువైనది. సమయపాలన. వ్యక్తిత్వ వికాసంలో ముఖ్యవిషయం. ఎప్పుడు చేయవలసిన దానిని అప్పుడే చేయడం వ్యక్తిత్వవికాస లక్షణం. చిన్నప్పుడు సమయపాలనను గురించి చెప్పి కొన్ని మాటలు రేపు చెయ్యాల్సిన పని ఇవ్వాళ చెయ్యి. ఇవ్వాళ చెయాల్సిన పని ఇప్పుడే చెయ్యాల్సిన పని ఇవ్వాళ చెయ్యి. ఇవ్వాళ చెయాల్సిన పని ఇప్పుడే చెయ్యి. అని ఎందుకంటే రేపటికి సరియైన రూపంలేదు. రేపు ఏమవుతుందో మనకు తెలియదు. కాబట్టి ఇవ్వాళను సమర్థవంతంగా ఉపయోగించు కంటే ప్రతిరోజు నీ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**నిబద్ధత :-** చేసే పనిమీద నిబద్ధత ఉంటే నీవు తప్పకుండా గొప్పవాడివి అవుతావు. చేసే ప్రతి పని మీద నీవు 100% శ్రద్ధ పెట్టు అని చెప్పి చేయదలచుకున్న పనిని, అంకితభావంతో చేయాలి. నిబద్ధత ఉంటే. మనం చేసే పనిలో మడమ త్రిప్పనక్కరలేదు. ఇది మన విశ్వసనీయతను పెంచుతుంది. అప్పుడు మన వ్యక్త్విం. ఇతరులకు ఆదర్శం అవుతుంది.

**నమ్మకం :-** ఏ సంబంధంలోనైన నమ్మకం చాలా అవసరం. తన బిడ్డ తల్లికి నిజం. తండ్రికి నమ్మకం నమ్మకం లేని బంధాలు అనుబంధాలలు నీటి మీద రాతల్లాంటివే. ప్రతి మనిషి జీవితం నమ్మకంతోనే

మడిపడి ఉంటుంది. నమ్మకం లేనిదే ఒక్క అడుగూ ముందుకు వేయలేం నమ్మకం వుంటే ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు. కాబట్టే నెపోలియన్ అసాధ్యం అనే పదాన్ని డిక్షనరీలోరాచి తీసివేయాలన్నాడు మనం చేసే పనిపై నమ్మకం వుంటే అసాధ్యం అనేది ప్రపంచంలోనే లేదు. ప్రతిదీ సాధ్యమే నిరంతరం ఇతరుల్ని అనుమానించరాదు. మనిషికీ మనిషికీ వారధి కట్టేది నమ్మకం మనిషిని నమ్మడం, వ్యక్తిత్వ వికాసంలో ప్రాథమిక లక్షణం.

**పరస్పర సహకారం :-** మానవ జీవితం, మనుష్యుల మధ్య పరస్పర సహకారంతో నడుస్తుంది, సహకారం, కృతజ్ఞత అనేవి జీవితానికి రెండు కళ్ళ వంటివి. ఈ రెండు కళ్ళనూ కాపాడే బాధ్యత ప్రతిపౌరుడి మీద ఉంటుంది. ఈ బాధ్యతను నిర్వహించిన వాళ్ళదే గొప్పవ్యక్తిత్వం. గొప్పవ్యక్తులకు గొప్ప సామాజిక స్వప్నం ఉండాలి. గొప్పవ్యక్తులు. అలాంటి సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలి. ఎందరో త్యాగధనులు స్వాతంత్ర్యం కోసం. ముఢాచారాల నిర్మూలన కోసం తమ జీవితాలను త్యాగం చేసి చరిత్రకెక్కారు. వారి మహోన్నత వ్యక్తిత్వం బాటలో నడిస్తే మనం కూడా గొప్పవ్యక్తులం కకాగలం. నిబద్ధతా నిమగ్నతల వల్లనే మన వ్యక్తిత్వాలు వికసిస్తాయి. గురజాడ బోధనల్ని ఆచరిస్తే. మన వ్యక్తిత్వాలు వికసిస్తాయి.

గురజాడ ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో ధృవతారగా ప్రకాశించిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు దేశభక్తుడుగా. ప్రజాకవిగా భావకవిగా, సంస్కర్తగా కొత్త దనాన్ని చేకూర్చారు. వీరు కవిగా పరిశోధకుడుగా భాషా వేత్తగా. నాటకకర్తగా తెలుగు సాహిత్యంలో కొత్త ఒరవడులను సృష్టించి తెలుగు జాతిని జాగృతం చేశారు. ప్రస్తుతం ఉన్న విజయనగరం జిల్లాలోని యలమంచిలి తాలూకాలో రాయవరం గ్రామంలో కౌసల్యమ్మ, వెంటకదాసు అనే దంపతులకు గురజాడ అప్పారావు 1862 సెప్టెంబరు 21వ తేదీన జన్మించారు.

**కథానికలు :-** గురుజాడ తన కథలకు తీసుకొన్న కథావస్తువు ఆ కాలంలోని జీవిత వాస్తవాలకి సంబందించింది. అయితే ఆ కథల్లో కనిపించే పాత్రలు మనలో ఈనాటికి వున్నారు. కనుకునే గురుజాడ కథలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి.

1. మీ పేరేమిటి కథలో మతం పేరుతో జరిగేమోసాల్ని కళ్లకు కట్టినట్లు తెలిపారు.

2. దిద్దుబటు అనే కథలో వైవాహిక జీవిత సమస్య తెలుపబడింది. ఆధునిక స్త్రీలు మానవ చరిత్ర తిరిగి రాస్తారు.

3. మెటిల్డా కథానికలో కూడా వైవాహిక సమస్యే కారణంగా వుంది వయసు మళ్లిన మగవాళ్లు చిన్న పిల్లల్ని పెళ్లి చేసుకోవటం ఆ కారణంగా ఆ ఆడ పిల్లలు బాధపడటం వుంది. ఇలాంటి పెళ్లిళ్ల వలన వివాహ వ్యవస్థ అనేది రాక్షసంగా మారివిరతుంది. ఈమెటిల్డా కథల్లో రచయిత చెప్పారు.

**కన్యాశుల్కం :-** కన్యాశుల్కం కొండుభట్టియం, బిల్హణీయం, చిత్రాంగి కథలు మొ.వాటిలో నవ్యధారణులు కనిపిస్తాయి. ప్రజల భాషకు పట్టం గట్టిన ప్రథమ దృశ్యకావ్యం కన్యాశుల్కం గురజాడ కన్యాశుల్కం సమమకాలీన దురాచారమైన కన్యాశుల్కంపై ఎక్కుపెట్టిన అక్షరాస్త్రం సృజనాత్మకథ దర్శని కత కన్యాశుల్కంలో ఉన్నాయి.




పేరు : **సి. తేజావతి**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు


అంశం :

# కందుకూరి గురజాడ - సంఘ సంస్కరణల సాహిత్య పరిచయం

**కందుకూరి జీవితం సాహిత్యం :-**

అధునిక తెలుగు సాహిత్య పాశ్చాత్య సాహిత్యాలోని ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలలో అన్ని సాహిత్య ప్రక్రియల్ని తెలుగులోనికి ప్రతిభావంతంగా తెల్చిన రచయిత కందూకురి జననం 1848-నుండి 1919వ జీవించారు. దిని మూలంగా తెలుగు సాహిత్యంలో పరిణామదశ నుండి వికాసం దశకు వచ్చిందని తెలుస్తుంది.

విరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16వ తేదిన రాజమహేంద్రవరములో పుట్టారు. పున్నమ్మగా సుబ్బరాయుడు దంపతులకు జన్మించాడు 1853లో అక్షరాభ్యసం వేయడానికి విదిబడిలలో చేరారు. ఆబడిపంతులు పులిపాక అమ్మిరాజు విధిబడి గోపాలస్వామి ఆలయంలో వుండేది. మొదట అక్షరాలు, గుణింతాన్ని నేర్చుకొని ఈ విధిబడిలోనే ఎక్కలు కూడా నేర్చుకుంటారు ఆటు తర్వాత ఇంకోక విదిబడిలో చేరాడు. ఇది తిరుమళ్ల వారి యింటిలో వుండేది. ఇక్కడ విరేశలింగం బాల రామయణం, ఆమర నిఘంటవు రుక్మిణి శతకం, కృష్ణశతతం, ఆంధ్రనామ సంగ్రహవల్లే వేశారు. 1856లో పంతులుగారికి ఉపనయను జరిగింది. 1860లో బ్రిటిష్ వారి మండలం పాఠశాలలో ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చేరారు. 1861లో రాజ్యాలక్ష్మిమ్మంతో పంతులుగారి వివాహం జరిగింది. 1867లో విరేశలింగం పంతులు కేశవ చంద్రసేన్ ఉపన్యాలు చదివి, పాఠశాలల్లో ఆత్మూరి లక్ష్మన్నసింహబోధనలు విని, బ్రహ్మ ప్రభావితులయ్యారు. 1868-69 మధ్యకాలంలో ప్రవేవపరిక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలోనే కొన్ని పత్రికలకు రచనలు వ్రాస్తుండేవారు. ఇదీకాలంలో జద్దాంధ్ర నిరోష్ఠ నిర్వచనాని నైషదం వంటి గ్రంథాన్ని రచిస్తుండేవారు.

1871లో రాజరాజమహేంద్రవరములో బ్రిటిష్ వారి మండల పాఠశాలలో సహయోపాధ్యయ పదవిలో చేరాడు. 1872లో రెండవ తరగతి భాషాంతరీకరణ పరిక్షలో ఉత్తీర్ణులయ్యారు కోరడంలో.

శ్రీహర్షుని "రత్నావళి" అనువాదాన్ని షేక్స్పియర్ "ది కామెడి ఆఫ్ ఎర్రర్స్" అనే నాటాకానికి అనువాదమయిన చమత్కారి రత్నాపళిని విద్యార్థులచే ప్రదర్శింపజేశారు. హస్య సంజీటుకు మొదటి భాగంలో పందొమ్మిది ప్రహసనాలు వున్నాయి. హస్య సంజీవిని ద్వితియ బాగంలో పదహరు ప్రహసనాలు వున్నాయి. హస్య సహీవిని తృతియ భాగంలో ఎనిమిది ప్రహసనాలున్నాయి.

1875లో వీరు నాటక రచనకు పునుకున్నారు. 1891లో చివరి నాటకాన్ని రచించారు. 1875లో అభిజ్ఞాన శాకురులము అనువాదంలో ఆంధ్రరూపక రచన ప్రారంభించారని కొందరు చెప్పారు. మొదట షేక్స్ఫియర్ 'దికామెడి ఆఫ్ ఎర్రర్స్' అనే నాటకాన్ని అనవదించారు.

1880లో చమత్కార రత్నావళి, రత్నావళి అనే నాటకాల్వీన పూర్తి చేసివాటిని ప్రదర్శించారు. అలాగే దక్షిణ గోగ్రహణము అనే దాన్ని 1885లో వెలువరించారు. 1886లో సత్య హరిశ్చంద్ర నాటకం వెలువడింది.

**ఆప్లా నాటకానువాదాలు :-** 1) ది కామెడి ఆఫ్ ఎర్రర్ 187 2) విసీసు వర్తక చరిత్రము 1875 3) చమత్కార రత్నావళి 1880 4) రాగమంజరి

**సంస్కృత్తిక రూపకొనువాదాలు :-** 1) అభిజ్ఞాన శాకుంతలము 1875 2) రత్నావళి

**స్వతంత్ర్య పౌరాణిక నాటకాలు :-**

1) దక్షిణ గోగ్రహణము 1885 2) ప్రహ్లోద 3) సత్యహరిశ్చంద్ర 1886

**స్వతంత్ర సాంఘిక రూపకాలు :-**

1) బ్రహ్మ వివాహము  2) వ్యవహార ధర్మబోధిని  3) తిర్యక విద్వన్మహసభ

4) స్త్రీ పునర్వివాహనాటకము  5) వివేక వర్థిని

'గ్రేసు డార్లింగు కన్య' (1815-1842 ఆర్లియన్సు కన్య అనబడే జోన్ ఆఫ్ ఆర్క్ (1412-1431) ఎలిజబెత్‌పై బోరసాని (1780-1845) తీడిజయ్ గ్రే (1537-1554) మేరి కార్పెంటరు. (1807-1877) అనే కొంతల చరిత్రలు ఉత్తమ మా అనే ఉపన్యాసం వుంది.

**శాస్త్ర గ్రంథాలు :-** విజ్ఞాన శాస్త్రాన్ని గురించిన గ్రంథాలు పంతులుగారు రచించారు. 1878లో పదార్థ వివేచక శ్రాస్త్రాన్ని రచించారు. 1888లో శారీర

**సమన్వయం :-** ఆంధ్రప్రదేశ్ ఆధునిక చరిత్రలో విరేశలింగం పంతులుగారి స్థానం విశిష్టమైనది ఆంధ్రప్రదేశ్ సాంఘిక చైతన్యానికి సారస్వత వైవిధ్యానికి పంతులుగారు ఎంతో కృషి చేసారు. పంతులుగారు జీవితంలో ఉత్తమ సంఘ సంస్కర్తగా సాహితివేత్తగా రుపొందారు. పంతులు గారిది. సంపూర్ణ వ్యక్తిత్వం కల జీవితం విరేశలింగం పంతులుగారు గోప్పవేదావి ఆంద్రదేశంలో ఆయన చేసిన సేవ బహుముఖమైనది. అపారమైనది మహోన్నత మానవతవాది పంతులుగారు విశ్వమానవి కళ్యాణం పంతులుగారి ధ్యేం.

**గురజాడ అప్పారావు జీవితం - సాహిత్యం :-** ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో ద్రవతారగా ప్రశ్నించిన నవయుగ వెతావికుడు గురజాడ అప్పారావు దేశభక్తుడుగా ప్రజాకవిగా, భావకవిగా సంస్కర్తగా తోత్లదనాన్ని చేకుర్చారు. వీరు కవిగా పరిశోధకుడుగా ప్రస్తుతం ఉన్న విజయనగరం జిల్లాలోని యంమంచిల్ల తాలుకాలో రాయవరం గ్రామంలలో తాసల్యమ్మ, వెంకటవాసు అనే దంపతులకు గురజాడ అప్పారావు 1862 సెప్టెంబరు 27వ తేదిన జన్మించారు.

**విద్య - ఉద్యోగాలు :-** వీరి విద్యాభ్యాసం చీపురుపత్తిలోనూ, విజయనగరం కళాశాలలో జరిగింది. 1886 బి.ఏ. పరిక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంతకుముందు కొంతకాలం విజయనగరంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేశారు. కొన్ని వాళ్లకు డిప్యూటి కలెక్టరు ఆఫీసులోని గుమాస్తా పని చేసారు. 1887సం. విజయనగరం మహారాజ కళాశాల తెలుగు ఉపన్యాసక ఉద్యోగన్ని విడిచిపెట్టి విజయనగర సంస్థానం పరిశోధకుడిగా చేశారు. ఆనందగజపతి సోదరి అయినా రీవా మహరాణికి అంతరంగిక కార్యదర్శి 1898 నుండి పనిచేశారు. గురజాడ బాల్యం నుంచి పుస్తక పఠనంపై అత్యంత శ్రద్ధాసక్తులు వుండురి.

**వివాహం కుటుంబం :-** బి.ఏ.పూర్తి చేసిన తరువాత 1885లో గురజాడ దేవరపల్లి గ్రామవాసి శ్రీవెల్లి ప్రగడ సన్యాసింగాడి కుమార్తె అప్పలనరసమ్మితో పెళ్ళి జరిగింది. మమాగారు కొంత సంపన్నులు అయినప్పటికి గురజాడ మెట్రిక్యులేషన్ చదువుతున్న రోజుల్లోనే ఆంగ్లలో కోకిల అనే కవితతో మొ.. సికింద్రాబాద్‌లోని ఆంధ్ర విశ్వసాహిత ఈ ఖండకావ్యాను అన్‌లిట్ అనే పుస్తకం 1963లో ముద్రించారు.

**కథనికలు :-** గురుజాడ తన కథలకు తీసుకొన్న కథవిస్తువు ఆకాలంలోని జీవిత వాస్తవాల సంబంధించింది.

1) మీ పేరీమటి  2) దిద్దుబాటు  3) మెటిల్లా  4) సంస్కర్త హృదయం (స్టూపింగ్ టై రైజ్)

5) మతము: విమతము  6) సౌదామిని (ఒక నవలకు స్థూలరూపం)

మీ పేరేమిటి కథలో మతం పేరుతో జరిగే మోసాల్ని కళ్లకు కట్టినట్లు తెలిపారు.



పేరు : **పి. లావణ్య**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# వ్యక్తిత్వ వికాసం

మనిషి వ్యక్తిత్వమే, అతడి చిరునామా. "వ్యక్తి", వ్యక్తిత్వం, వ్యక్తిత్వ వికాసం" అనే పదాలు వున్నాయి. "పుట్టిన ప్రతి మనిషి ఒక వ్యక్తి ప్రతిమనిషికీ. ఒక వ్యక్తిత్వం" ఉంటుంది. ఆ వ్యక్తిత్వన్ని అభివృద్ధి చేసికొంటే, మనిషి మనీషి అవుతాడు.

**వ్యక్తిత్వవికాసం**

వ్యక్తిత్వం అంటే వ్యక్తియొక్క స్వభావం శిశువు పుట్టినన తర్వాత తన యింటి నుండి, పరిసరాల నుండి తనకు సంక్రమించిన లక్షణాలను తన ప్రయత్నం ద్వారా మరికొన్ని విశిష్టలక్షణాలను సంపాదించుకొని. వాటిని సమన్వయం చేసికొన్న మూర్తిమత్వమే వ్యక్తిత్వం. వ్యక్తిత్వం అంటే, వ్యక్తి, సమూహం పట్ల ప్రతిస్పందించే తీరు. మనచుట్టూ ఉన్న సమాజంతో మనం ఏర్పరచుకొనే ఆరోగ్యకరమైన సంబంధమై మన వ్యక్తిత్వం. సాటి వ్యక్తుల పట్ల మన ప్రవర్తనే మన వ్యక్తిత్వం భిన్న సామాజిక రంగాల్లోని మనుష్యులపట్ల మనం ప్రవర్తించే తీరు మన వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వం నిరంతరం వికాసం పొందాలి. "మనిషి ఎదిగేకొద్దీ అతడిలోని చెడ్డగుణాలల శాతం తగ్గి, అతడు మంచి గుణాలరాశిగా నిలబడాలి". ఇదే వ్యక్తిత్వవికాసం, వ్యక్తిత్వానికే కుల మత ధనాలకూ సంబంధం లేదు.

**వ్యక్తిత్వ వికాసాన్నిప్రభావితం చేసే అంశాలు**

**సమాజంలో బ్రతకడం:**

వ్యక్తి, సమాజంలో బ్రతకడం ఎలా? అన్నది. వ్యక్తిత్వ వికాసంలోని మొదట అంశం సమాజంలోని పెక్కుమంది వ్యక్తులతో కలసి తాను జీవించడం, వ్యక్తిత్వ వికాసంలో మొదట మెట్టు "స్నేహంతో ఇతరుల మనస్తత్వాలతో సర్దుకుంటూ సామరస్యంగా బతకడం" గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం.

**సవాళ్లను ఎదుర్కోడం**

జీవితం సవాళ్లమయం. సవాళ్లను ఎదుర్కోడం వాటిని పరిష్కరించుకోవడం గొప్ప వ్యక్తిత్వం. సవాళ్లకు భయపడి పారిపోరాదు. "చెట్టపట్టాల్ పట్టుకొని దేశ స్థులంతా నడవవలెనోయ్" అనే జ్ఞానం కల్గి యుండడం, గొప్ప వ్యక్తిత్వం.

**ఆశావాదం - అనుకూల ఆలోచన**

"ఆశవాదం - అనుకూల ఆలోచన అనేవి గొప్ప వ్యక్తిత్వానికి మంచి సంకేతాలు". నిరాశ, వ్యతిరేక ఆలోచన జీవితాన్ని దు:ఖమయం చేస్తాయి. "మన లక్ష్యసాధనలో ఎదురయ్యే అడ్డంకులను ఛేదించుకొని ముందుకు నడవాలి." నిరాశకు గురియై ప్రయత్నాన్ని విరమించరాదు." ఆశావాదం మానవ ప్రస్థానానికి, కరదీపిక, అనుకూల ఆలోచన, మానవుల అభివృద్ధికి పతాక..

**ఆత్మవిమర్శ**

పరనిందకన్నా, ఆత్మవిమర్శ మన వ్యక్తిత్వ వికాసానికి బాగా దోహదం చేస్తుంది. "మనల్ని మనం ప్రక్షాళన చేసకోడానికి ఆత్మవవిమర్శ" సామపడుతుంది.



పేరు : జె. ఝాన్సీరాణీ
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# కుటుంబం విలువలు

## కుటుంబ విలువలు

భార్యపిల్లలు, తల్లిదండ్రులు, అన్నాదమ్ముళ్ళు, అక్కాచెల్లెళ్లు, అత్తామామలు ఇలా ఎన్నో బంధాలు అనుబంధాలు అందరిమధ్య రక్త సంబంధంతో కూడిన అనురాగం, గౌరవం, మమకారం కనిపిస్తుంది. నీది నాది అనకుండా మనది అనే అందమైన ఆప్యాయతతో కూడిన భావన అందరికీ ఉంటుంది. కానీ నేడు ఈ అనుబంధాలన్నింటిలో ఎన్నో పరిమితులు, వలయాలు, పోరలు, ఆత్మవంచనలు, స్వార్థాలు, మోసాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు కుటుంబం అది ఎంత పెద్దదయినా, పరస్పరం ఒకే చోట కలిసి ఉన్నా, వేర్వేరుగా నివసిస్తున్నా అందరి ప్రేమగా చూసుకుంటు, అందరి పట్ల గౌరవభావంతో మసలకుంటూ బాధ్యతలలను సమానంగా పంచుకుని అందరిని ఏకత్రాటిపై నడిపించే ప్రయత్నం చేసేవారు. కానీ, నేడు సంబంధాలు, అనుబంధాలకు అర్థాలే మారిపోయయా అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఎవరికి వారే మయినా తీరే అన్నట్టుగా ఉంది నేటి పరిస్థితి.

డబ్బు సంపాదనపైనే ఎక్కువ దృష్టి పెట్టడం వల్ల మానవ సంబంధాల ప్రాముఖ్యత పలుచబడిపోతున్నది. ఒకే ఇంట్లో నివసించే వారిలో సయితం ఇది నీది, అది నాది అన్న దయనీయ వాతవరణం నెలకోని ఉంది. ఇలా ఎవరికి వారు బిజిగా బ్రతికేస్తూ పిల్లల పెంపకాన్ని అనామకులకు వదిలేసి, పెద్దవారిని వృద్ధాశ్రమాలకు పంపుతున్నారు. ఈ కారణంగా కుటుంబ విలువలు నీరుగారడమ్మేక, తల్లిదండ్రులకు, పిల్లలకు మనవళ్లకు మధ్య ఉండాల్సిన అనుబంధం అనురాగం, ఆప్యాయతలు కోరవడతున్నాయి.

### కుటుంబ వ్యవస్థలో విలువలు:

ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ కుటుంబ వ్యవస్థ కనిపిస్తుంది. ఇది ఎప్పుడు ఆరంభమైనప్పుడు మానవులు సమూహంగా జీవించి, వివాహ వ్యవస్థ ఆవిర్భవించాక కుటుంబ వ్యవస్థ మొదలైందనే అభిప్రాయం ఉంది. అందుకే కుటుంబం, వివాహం సమాంతర వ్యవస్థలని అంటారు. అనాగరిక యుగంలో తప్ప మానవ చరిత్రను అవగాహన చేసుకున్న ప్రతిదశలోనూ కుటుంబ వ్యవస్థ కనిపిస్తుంది.

### భారతీయ జీవన విధానం :

భారతీయ సమాజంలోని వివిధ సమూహాల్లో, సామాజిక వ్యవస్థలో కుటుంబం, వివాహం, బందుత్వం ప్రధానమైనవి. వ్యక్తిని సామాజిక, సాంస్కృతిక జీవిగా మలిచే ప్రక్రియలో కుటుంబ, వివాహ వ్యవస్థలు ప్రముఖపాత్ర జీవిగా మలిచే ప్రక్రియలో కుటుంబ, వివాహ వ్యవస్థలు ప్రముఖపాత్ర పోషిస్తాయి. వ్యక్తి జీవన విధానాన్ని క్రమబద్ధీకరించడంలోనూ ప్రవర్తనను నియంత్రించడంలోను కూడా కుటుంబం వివాహం కీలకమైనవే. కుటుంబానికి కొన్ని నిర్ధిష్టమైన లక్షణాలుంటాయి అవి.

- కుటుంబానికి వివాహం పునాది వివాహం ద్వారా స్త్రీ పురుషులిద్దరూ కుటుంబాన్ని ఏర్పరచుకోని....సామాజిక ఆమోదమోగ్యమైన వైవాహిక సంబంధం ద్వారా సంతానోత్పత్తి

చేసి.... సమాజం నిరంతరం కొనసాగేలా చేయడం కుటుంబం, వివాహం అవినాభావ సంబంధమున్న భావనలు.

- కుటుంబాన్ని సాధారణమైన సామాజిక సమూహంగా పరిగణించలేం. కుటుంబానికి ప్రతి సమాజంలో ఓ విశిష్టత ఓ విశిష్టత, ప్రత్యేకత ఉంటాయి.

**వైవిధ్యభరితం :**

కుటుంబ వ్యవస్థ అన్ని సమాజల్లో ఒకేలా ఉంటుందా? అంటే ఉండదనే సమాధానమే వస్తుంది. ఒక్కో సమాజంలో ఒక్కో రకంగా కుటుంబం కనిపిస్తుంది. సమాజ శాస్త్రవేత్తలు కొన్ని ప్రాతిపదికల ఆధారంగా కుటుంబాన్ని వివిధ రకాలుగా వర్గీకరించారు.

**యాజామాన్యానుగుణం :**

కుటుంబం పై ఉండే యజమాన్యం, అధికారాన్ని బట్టి రెండు రకాలుగా వర్గీకరించారు. అవి......

**1. పితృస్వామిక కుటుంబం:**

కుటుంబంపై అధికారం పురుషుడి చేతుల్లో ఉంటే దాన్ని పితృస్వామిక కుటుంబం అంటారు. మన దేశంలో చాలామేర కనిపించేవి పితృస్వామిక కుటుంబాలే.

**2. మాతృస్వామిక కుటుంబం:**

కొన్ని సమాజాల్లో యాజమాన్యం స్త్రీల చేతుల్లోను ఉంటుంది. అలాంటి కుటుంబాన్ని మాతృస్వామిక కుటుంబం అని అంటారు. ఇందులో ఆస్తి తల్లి నుంచి కుతురుకు సంక్రమిస్తుంది. కేరళలోని నాయిర్ కుటుంబాల్లో ఈ మాతృస్వామిక కుటుంబ వ్యవస్థ కనిపిస్తుంది.

**పరిమణ క్రమం:**

కుటుంబ పరిమాణాన్ని బట్టి కుటుంబాలను 2 రకాలుగా చెప్పారు. అవి....

**1. ప్రాథమిక కుటుంబం లేదా వ్యష్టి కుటుంభం :**

భార్యభర్తలు లేదా వారితోపాటు వారి అవివాహిత సంతానం కుటుంబ సభ్యులైతే దాన్ని ప్రాథమిక లేదా వ్యష్టి కుటుంబం అంటారు.

**2. ఉమ్మడి కుటుంబం లేదా సమిష్టి కుటుంబ వ్యవస్థ :**

రెండు లేదా మూడు తరాలకు చెందిన వ్యక్తులు ఒకేచోట నివసిస్తుంటారు. ఒకే వంటగది ఉండి. ఒకే సంస్కృతి, సంప్రదాయాలతో ఉమ్మడి ఆస్తిని కలిగి, కుటుంబ పెద్ద ఆధిపత్యంలో ఆ ఆస్తి ఉంటే దాన్ని ఉమ్మడి కుటుంబం అంటారు. ఆస్తి విభజన లేకపోవడం ఇందులో ప్రధానమ్గెంది. ఇందులో పితృస్వామిక, మాతృస్వామిక కుటుంబాలుంటాయి. కేరళలోని నాయిర్ సమూహంలో, మేఘలయలోని ఖాసీ తెగల్లో కూడా మాతృస్వామిక సమిష్టి కుటుంబ వ్యవస్థ కనిపిస్తుంది.

**జీవన క్రమం:**

మరో రకమైన వర్గీకరణ కూడా ఉంది.

**1. వైవాహిక కుటుంబం:**

సంతతి కాకుండా కేవలం భార్యభర్తలుండేది.



పేరు : **ఎం. సుజాత**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# గిడుగు భాషా సంస్కరణం వ్యావహారిక భాషోద్యమం

**బాల్యం :-**

గిడుగు రామమూర్తి పంతులు ఆగష్టు '29' 1863లో శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో జన్మించారు. తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. వీర్రాజు పర్వతాలపేటలో ఠాణాలో సముద్దారు (రెవెన్యూ అధికారి)గా పనిచేస్తుండేవాడు. గిడుగు 1875 దాకా ప్రాథమిక విద్య ఆ ఊళ్ళోనే జరిగింది. తర్వాత తండ్రి వీర్రాజు చోడవరం బదిలీ అయి అక్కడే విషజ్వరంతో '1875' లోనే చనిపోయాడు.

తర్వాత గిడుగు విజయనగరంలో మేనమామ ఇంట్లో ఉంటూ రామమూర్తి మహారాజావారి ఇంగ్లీషు పాఠశాలలో ప్రవేశించి '1875' మొదలు 1880 వరకు విజయ ఉత్తీర్ణు ఉయ్యాడు. ఆ రోజుల్లో 'గురజాడా అప్పారావు' సహధ్యాయి. అదే సంవత్సరమే రామమూర్తికి పెళ్లిఅయింది. '1880'లో ముప్పై రూపాయల జీతం మీద 'పర్లాకిమిడి' రాజావారి స్కూల్లో ఫస్టుఫారంలో చరిత్ర బోధించే అధ్యపకుడైయ్యాడు. సంసార భారం రామమూర్తిపై పడింది. 1886లో ఎఫ్ఏ, 1894లో బి.ఏ మొదటి రెండు భాగాలు (చరిత్ర తప్ప) పాసయ్యాడు. '18962లో మూడవ భాగం పాసై పట్టం పుచ్చుకున్నాడు.

**సవరల భాషా విద్యాభివృది&ధ కృషి :-**

ఆ రోజుల్లోనే అతనికి దగ్గరలో ఉండే అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరల వచ్చిన ఒక సవరల వ్యవహర్తను ఇంట్లో పెట్టుకొని సవరల భాష నేర్చుకున్నాడు. ఇది చాలా సంవత్సరాలు పట్టింది. సవరల భాషలో పుస్తకాల వ్రాసి సొంతడబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకులకు జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశాడు. ఇందుకు మద్రాసు ప్రభుత్వం '1913'లో "రావుబహుదూర్" అనే బిరుదు ఇచ్చారు.

మొదట ఇయన '1894'లో గవర్నరు పర్లాకిమిడికి వచ్చినప్పుడు సవరల విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వంకి సవరల దేశంలో పాఠశాలలు పెట్టలని వినతి పత్రాన్ని సమర్పించచారు. తొలుత గవర్నర్ సుముకత చూపిన జిల్లా కలెక్టరు చూపలేదు. సవరదేశంలో విప్లవం పుట్టించడానికి కలెక్టరు గవర్నరు మనసు మార్చెశాడు. రామమూర్తి ప్రయత్నం ఫలించలేదు. అయిన ఆయన నిరుత్సాహ పడలేదు తానే సొంతంగా సవరలకు పాఠశాల నిర్మించారు.

**వ్యావహారిక భాష :-**

గ్రాంధిక వ్యావహారిక భాషా వాదాలు కోనసాగుతున్న రోజుల్లో వ్యవహారిక భాషా రూపాల్ని అనేక ఉపత్తులతో చెప్పిన భాషావేత్త గిడుగు. వ్యావహారిక భాషను పత్రికలవల్ల, వ్యాసంవల్ల, ఉపన్యాసంవల్ల, వేదికలమీద, ప్రయోగించి ప్రచారం చేసిన ఆధునిక తెలుగు భాషా ద్రష్టి "గిడుగురామమూర్తి".

**నిర్వచనం :-**

మాతృభాష ఏ విధంగా మాట్లాడబడుతుందో అలాగే రాయడం. ఆ విధంగానే వ్రాయలని అది కోల్పోతే ఆ భాషకు పునాది సడలిపోతుందని అర్థం చెప్పేవాడు. గిడుగు తెలుగు వ్యావహారిక భాషకు సంస్కృత భాష పెద్ద అడ్డంకి అని అనేక విధాలుగా ఉదహరించారు.

**భాష - వ్యాకరణ ప్రభావం :-**

తెలుగు భాషపై వ్యాకరణ ప్రభావం ఎక్కువగా వుందన్న విషయాన్ని గిడుగు గుర్తించారు. అందుకే నన్నయ నుండి చిన్నసూరి వరకు వ్యాకరణ గ్రంథాలు వ్రాసిన వారికి పాణి మార్గదర్శకుడు అయ్యాడు. అందుకే గిడుగు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి ప్రాచీన గ్రంథాన్ని, సమకాలీన రచనల్ని, వ్యయభాషని గిడుగు పరిశీలించారు. ప్రాచీనభాష, అనంతరభాష అని రెండు విధాలుగా తెలుగును విభజించడం జరిగింది.

**వ్యావహారిక భాష - గిడుగు కృషి :-**

భాష బోధన వ్యవహారికంలో ఉండాలన్న ఆయన ఆలోచనకు '1907'లో ఉత్తర కోస్త జిల్లాలకు స్కూల్ ఇన్స్పెక్టర్‌గా వచ్చిన 'J.A.యేట్స్' అనే ఆంగ్లేయుడి ఉపాధ్యాయు పటం చెప్పేటప్పుడు గమనించగా పుస్తకాల్లో భాషలో ఉన్న భాషలో చెప్పకుండ మీరు వేరేలా చెప్తున్నారే అని ఆ కలేజీ ప్రిన్సిపల్ అయిన 'శ్రీనివాస అయ్యాంగర్'ని ప్రశ్నించగా అప్పుడు ఆయన ఇలా అన్నారు మీ ప్రశ్నకు సమాధానం 'గిడుగురామమూర్తిపంతులు' చెప్పగలరు. అని చెప్పగా గిడుగును పిలిపించి ఆయన సందేహాన్ని చెప్పారు. అప్పుడు ఆయన పుస్తకాల్లో ఉండే గ్రాంథికంలో పిల్లలకు భోధిస్తే వాళ్లకు అర్థం కాదు అందుకే బోధన వల్లకు అర్థమయ్యే వాళ్ళు మాట్లాడే భాషలోనే ఉంటేనే విద్యార్థి నేర్చుకోగలరు. అని చెప్పెను. 'J.A.యేట్స్' కూడా ఆలోచించి గిడుగుకు మద్ధతు తెల్పాడు. ఆయన ఈ విషయం పై ప్రభుత్వంతో సంప్రదించి విషయాన్ని తెలుపారు. అందుకు గాను '1912-13'లో పాఠశాల ఫైనల్ బోర్డు తెలుగు వ్యాసపరీక్షను గద్యంలో లేదా వ్యావహారిక భాషలో రాయవచ్చనని ఆదేశాలు జారిచేసింది. అప్పటి నుండి పాఠశాల, కళాశాలలో పాఠ్య పుస్తకాలు వ్యవహారిక భాషలో వెలువడం మొదలుపెట్టారు.

'1919' ఫిబ్రవరి '28'న రాజమహేంద్ర వరంలో కందుకూరివీరేషలింగం అధ్యక్షతన గిడుగు రామామూర్తి కార్యదర్శిగా "వర్తామాన ఆంధ్ర ప్రవర్తన సమాజం" స్థాపించారు. గిడుగు సంపాదకత్వంలో తెలుగు పత్రికలలో భాష ప్రయోజన విన్నపం అనే దాన్ని గురించి ఆంగ్లంలో "ఏపులర్ లిటిరేచర్ ఏ మెమగాండమ్ ఆన్ మాడ్రన్ తెలుగు" అనే వ్యాసంలో తన అభిప్రాయాలను ప్రకటించారు. "ఆంధ్రపండితుభిషక్కుల భాషా భేషజం" అనే పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకం ద్వారా పండితులకు తెల్పిపనది ఏమనగా? అయ్యు మీరు రాసే పుస్తకాలు గ్రాంథికంలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో వ్రాయండి అని కోరారు. వ్యవహరిక భాషకి గిడుగుచేసిన కృషి మరువలేనిది. ఆయన చేసిన కృషికి మద్రాస్ ప్రభుత్వం "రావు బహాదూర్" అనే బిరుదుని ఇచ్చింది.

**"గిడుగు రామమూర్తి :-**

గారి ఆయన జీవితాంతం వరకు వ్యవహారిక భాష ఉద్యమానికి పాలపడ్డారు. చివరికి 'జనవరి' '22'న '1940'లో మరిణించారు.

ప్రభుత్వం తెలుగు భాషకు ఇయన చేసిన కృషికి ఆయన పుట్టినరోజన ఆగష్టు '29' తెలుగు భాషాదినోత్సవంగా ప్రకటించింది.

**గిడుగు రామమూర్తి గొప్ప తనం :-**

తెలుగు వ్యావహారిక భాషా వ్యాపికి గిడుగు యావజ్జీవం కృషి చేసారు. అందుకే ఆంధ్రులందరూ వారికి ఋణపడ్డారు.



పేరు : **యం. వెంకటలక్ష్మీ**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# గురజాడ అప్పారావు

**గిడుగు రా**

**గురజాడ అప్పారావు జీవితం - సాహిత్యం :**

ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో ధృవతారగా ప్రకాశించిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు దేశభక్తుడుగా, ప్రజాకవిగా, భావకవిగా, సంస్కర్తగా కొత్త దనాన్ని చేకూర్చారు. వీరు కవిగా, పరిశోధకుడుగా భాషావేత్తగా నాటక కర్తగా తెలుగు సాహిత్యంలో కొత్త ఒరపడులను సృష్టించి. తెలుగు జాతిని జాగృతం చేశారు. ప్రస్తుతం ఉన్న విజయనగరం జిల్లాలోని యలమంచిలి తాలుకాలో రాయవరం గ్రామంలో కౌసల్యమ్మ, వెంటకదాసు అనే దంపతులకు గురజాడ అప్పారావు 1862 సెప్టెంబరు 21వ తేదిన జన్మించారు.

**విద్య - ఉద్యోగాలు :**

వరి విద్యాభ్యాసం చీపురుపల్లిలోనూ, విజయనగరం కళాశాలలో జరిగింది. 1886 బి.ఏ. పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంతకుముందు కొంతకాలం విజయనగరంలోని ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసారు. కొన్ని నాళ్లకు డిప్యూటి కలెక్టర్ ఆఫీసులో గుమస్తాపని చేసారు. 1887 సం. విజయనగరం. మహారాజ కళాశాల తెలుగు ఉపన్యాసక ఉద్యోగాన్ని విడిచి పెట్టి విజయనగరం సంస్థానం పరిశోధకుడిగా పని చేశారు. ఆనందగజపతి సోదరి అయిన రీవా మహరాణికి అంతరంగిక కార్యదర్శి 1898 నుండి పని చేశారు. ఆ సందర్భములోనే కావ్య రచనలు చేపట్టారు. గురజాడకు బాల్యం నుంచి పుస్తక పఠనంపై అత్యంత శ్రద్ధ సక్తులు వుండేవి.

**వివాహం - కుటుంబం:**

బి.ఏ.పూర్తి చేసిన తరువాత 1885లో గురజాడ దేవరపల్లి గ్రామవాసి శ్రీఎల్లా ప్రగడ సన్యాసిరాజు కుమార్తె అప్పల నరసమ్మతో పెళ్లి జరిగింది. మమగారు కొంత సంపన్నులు అయినప్పటికి.

1913-14 - విశ్వ విద్యాలయాలు - సంస్కృత మాతృభాషల నివేది

1913-14 - ది అన్నాలల్స్ ఆఫ్ హిందేష్ - అనంతపూర్

1914 - డిసెంట్ పత్రం (ఇంగ్లీషులో)

1915 - లంగరెత్తుయు

గురజాడ మెట్రిక్యులేషన్ చదువుతున్న రోజుల్లోనే ఆంగ్లంలోని కోకిల అనే కవితతో రచనలు మొదలైనది. సికింద్రాబాద్‌లోని ఆంధ్ర విశ్వ సాహితీ ఈ ఖండకావ్యాన్ని అన్‌లిట్ అనే పుస్తకంలో 1963లో ముద్రించారు. విక్టోరియా రాణికి ప్రశంసిస్తూ గురజాడ 1887లో ఇంగ్లీషులో పద్యాలు వ్రాసార కానీ ఇవి లభ్యంకాలేదు.

**కథానికలు :**

గురజాడ తన కథాలకు తీసుకొన్న కథావస్తువు ఆ కాలంలోని జీవిత వాస్తవాల సంబంధించింది.

గురజాడ కథలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి. అని డా.భాస్కర స్వర్ణాంబగారు పేర్కొన్నారు.

1. మీ పేరేమిటి

2. దిద్దుబాటు

3. మెటిల్డా

4. సంస్కర్తా హృదయం (స్టూపింగ్ టు రైజ్)

5. మతయు : విమతయు

6. సౌదామిని (ఒక నవలకు స్థూల రూపం)

**1. మీపేరేమిటి:-** మతం పేరుతో జరిగే మోసాన్ని కళ్లకు కట్టినట్లు తెలిపారు. శైవులకు వైష్ణవుల అధిపత్యం పోరులో జరిగిన తగాదాలే ఈ కథకు ఇతివృత్తం. కారణాలు దొంగ భక్తుల వ్యక్తిస్వార్థాలు అని కథ ద్వారా తెలిపారు.

**2. దిద్దుబాటు :-** దిద్దుబాటు అనే కథలో వైవాహిక జీవిత సమస్య తెలుబడింది. స్త్రీలు మానవ చరిత్ర తిరిగి రాస్తారు. గురజాడ పేర్కొనడం ఉంది. వేశ్యాలోలుడవుతున్న భర్తగోపాలరాను మార్చి తన సంస్కరవంతుడైన భర్త చెడువారాలో నడుస్తుంటే.

**3. మెటిల్డా :-** కథానికలో కూడా వైవాహిక సమస్యే కారణంగా వుంది. వయసు మళ్లిన మఅలగవాళు చిన్న పిల్లన్ని పెళ్లి చేసుకోవటం. ఇలాంటి పెళ్లిళ్లు వలన వివాహ వ్యవస్థ అనేది రాక్షసంగా మారిపోతుంది. ఈ మెటిల్డా కథల్లో రచయిత చెప్పారు.

**4. సంస్కర్త హృదయం :-** అనే కథలో వేశ్యావృత్తి నిర్మూలన అంశంగా వుంది. ఆనాటి సంఘంలో పాతుకుపోయినా వేశ్యా సమస్యను పాగొట్టడానికి రంగనాథయ్యార్ సంఘ సంస్కర్తలు ముందుకు వచ్చేవారు. అలాంటి అభివృద్ధిధ గురజాడకు తృప్తినీయ లేదు.

**5. మతం - విమతం :-** కథకు పెద్ద మశీదు అనే పేరుంది. ఇందులో మాటలు వాడుక భాషలో వున్నాయి. కథా కథనం సులభ గ్రాంథిక భాషలో వుంది. రచయిత తాను కనిపించకుండా తన పాత్రలతో కథను నడిపించి వాటివెంట సాగకుల్ని తిస్వడం కొత్తగా వుంది.

**6. సౌదాని :-** ఒక నవలకు స్థూల రూపం అనిపిస్తుంది. ఈ కథానిక ఇంగ్లీషులో రాయబడింది. ఇది అసంపూర్ణమైన కథ. ఇందు స్త్రీల సమస్యలను గూర్చి రోతులుగగా అలోచనలు చేయడం వుంది.

**నాటకాలు :-** కన్యాశుల్కం బిల్హణీయం కొండుభట్టీయం అనే నాటకాలు వ్రాశారు. కన్యా తొలి కూర్పును 1892లో కూర్చారు. కన్యా శుల్క నాటకం గురజాడ జీవితంలో గొప్పవు తెచ్చింది. ఈ నాటకం ఆకాశానికి ఎత్తింది. ఆయనపై విమర్శలు కూరుపించింది.

ఈ సురో యని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయి?
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశీ సరుకులూ నించపోయి"

దేశర అభివృద్ధి చెందడం పాడిపంటల సంవృద్ధి అనే అభిప్రాయం ఇందులో వుంది. గతానికి కూడా భాష్యం చెప్పారు. కవిత్వంలో సందేశం ఉండాలనే ధ్యేయం గురజాడ కవితల్లో వుంది.

"గురజాడ రచనలన్నీ నష్టమయ్యిపోయి ఒక్కదేశ భక్తి మిగిలినా చాలును, అతడు ప్రపంచకవులలో ఒకడుగా లెక్కించగిన రుజువు కావడానికి ఎందువల్లనంటే గీతం సమస్త మానవుల జాతీయగీతం" అని ఒక వ్యాసంలో పేర్కొన్నారు.



పేరు : **కె. ఈశ్వరమ్మ**
తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం
ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# గాంధీ యుగం

# గాంధీ యుగం

1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని సౌరాష్ట్రంలో గల పపోరుబందర్‌లో జన్మించాడు.

తండ్రి పేరు - కరంచంద్

తల్లిపేరు - పుట్లిబాయ్ (కరంచంద్ యొక్క 4వ భార్య)

గాంధీజీ రాజ్‌కోట్‌లో ఆల్ (ఫ్రెడ్ హైస్కూల్, భావనగర్‌లలో సమర్‌దాస్ కాలేజిలో చదువుకున్నాడు. 1888లో లండన్‌కు వెళ్ళి యూసిఎల్ యూనివర్శిటీలోని లా ఇన్నర్ టెంపుల్‌లో 'లా'ను పూర్తి చేసి 1891 జూన్‌లో భారతదేశానికి తిరిగివచ్చాడు.

గాంధీజీ మొదటిగా బాంబేలో లా ప్రాక్టీస్ చేశాడు. కానీ అచ్చట విజయం సాధించలేక పోయాడు.

**గాంధీజీ కుమారులు :**

హరిలాల్ (1888)

మణిలాల్ (1892)

రాందాస్ (1892) దేవదాస్ (1900)

1948 జనవరి 3వన ఢిల్లీలో హత్యకు గురయ్యాడు

**బిరుదులు** - జాతిపిత (సుభాష్ చంద్రబోస్ ఇచ్చాడు)
- మహాత్మ
- (రవింద్రనాథ్ ఠాగూర్ ఇచ్చారు)
- బాపూజీ
- (జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చారు)
- కైజర్ -ఇ-హింద్ (హిందుస్థాన్ చక్రవర్తి)
- బ్రిటీష్ వారు ఇచ్చారు)
- హిందూదేశ సింహం అనికూడా అంటారు.

**వార్తా పత్రికలు** - Young India
- హరిజన్
- నవజీవన్
- Indian Opinion దక్షిణాఫ్రికాలో)
- The story of My Experiments with truth (గుజరాత్ భాషలో రాశాడు)
- Conquest of self
- Hindi Swaraj

**సంస్థలు** - సబర్మతి (గుజరాత్) వార్ధా, నివేదిత ఆశ్రయాలు (మహారాష్ట్ర)
- All India spinners Association
- All India Depressed Class Association

**దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఉద్యమం:**

గాంధీజీ దాడే అబ్దుల్లా యొక్క వ్యాపారంలో చట్టపరమైన సమస్యలను పరిష్కరించుటకై ఒక సంవత్సరం కాంట్రాక్టు పైన 1893లో దక్షిణాఫ్రికాకు చేరుకున్నాడు.

దర్బన్ నుండి జోహన్‌బర్గ్ మీదుగా (బిటో రిమా (ప్రస్తుతం ష్వానే) వెళ్లుటకు గాంధీజీ ఫస్ట్‌క్లాస్ రిజర్వేషన్ చేయించుకున్నాడు. Standarton అనే ప్రాంతం చేరినపుడు ఆంగ్లేయులు గాంధీజీని ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ నుండి బయటకు నెట్టివేశారు. ఆ రోజు రాత్రి గాంధీజీ దగ్గరలో ఉన్న St.Peter Maritzbery రైల్వేస్టేషన్ గడిపాడు.

దక్షిణాఫ్రికాలో ఉన్న జాతి వివక్షతను ముసిన గాంధీజీ ఒక సంవత్సరానికి బదులు 22 సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో ఉండిపోయాడు.

దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఉద్యమాన్ని 2 దశలుగా విభజించవచ్చును.

1. 1893-1906 మొదటి దశ

2. 1906-1915 రెండవ దశ

**మొదటి దశ** (మితవాద దశ): ఈ దశలో గాంధీజీ బ్రిటీషు వారికి పిటిషన్లను పంపేవాడు ఈ దశలోనే ఇండియన్ ఒపీనియన్ అనే పత్రికను, 1894లో నాటల్ ఇండియన్ కాంగ్రెస్ (జాతియ)ను స్థాపించాడు.

**రెండవ దశ** (ప్రతిఘటన దశ): 1906లో బ్రిటీష్ దక్షిణాఫ్రికా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టమును ప్రవేశపెట్టింది. దీని ప్రకారం దక్షిణాఫ్రికాలోని ప్రతి ఆసియావాసి తన వేలి ముద్రలో ఒక సర్టిఫికేట్‌ను పొందాలి. ఈ సర్టిఫికెట్‌లో తన వ్యక్తిగత సమాచారం ఉంటుంది. దీనికి వ్యతిరేకంగా గాంధీజీ మొట్టమొదటిసారిగా 1906లో సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు.

గాంధీజీ దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహాల కుటుంబాల కొరకు ఫినిక్స్ కాలనీ 1 టాల్‌స్టాల్ ఫార్మ్‌ను ట్రాన్స్‌వాల్‌లో ఏర్పాటు చేశాడు.

దక్షిణాఫ్రికాలో గాంధీజీని 'భాయ్' అని పిలిచేవారు. తర్వాత ఈ రిజిస్ట్రేషన్ చట్టం వెనుకకు తీసుకోబడింది. 1913లో బ్రిటీష్ దక్షిణాఫ్రికాతో ప్రభుత్వం రెండు చట్టలను ప్రవేశపెట్టింది. అవి

1) క్రిస్టియనేతర తరహాలో జరిగిన వివాహాలు రద్దు అవుతాయి.

2) సరైన పత్రాలు లేకుండా దక్షిణాఫ్రికాలో ప్రవేశించిన ఆసియావాసులకై 3 పౌండ్ల పన్ను విధించాడు.

ఈ చట్టాలకు వ్యతిరేకంగా 1913లో గాంధీజీ 2వ సారి సత్యాగ్రహాన్ని చేపట్టాడు. అప్పటి బ్రిటిష్ దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్ స్మట్స్‌చే గాంధీజీ అరెస్ట్ చేయబడ్డాడు.

1914లో రిలీఫ్ చట్టంతోపై చట్టాలు విరమించబడ్డాయి. ఇది బ్రహ్మాండమైన విజయం. దక్షిణాఫ్రికాలోని భారతీయులకు గాంధీ ఏకైక నియుక్తుడయ్యాడు. గాంధీ సత్యాగ్రహం అనగా రాతియుత ప్రతిఘటన'గా నిర్వచించాడు. అహింసా విధానం సత్యాగ్రహ ఉద్యమానికి మూలం.

'హింస కన్నా అహింస పరమోత్కృష్టమైనది. శిక్షించడం కన్నా క్షమించడం ధైర్యవంతులలు లక్షణం' అని గాంధీజీ పలికాడు.

1915లో స్మట్స్ గాంధీజీని విడుదల చేశాడు.

1915 జనవరి 9వ తేదీన గాంధీజీ భారత్‌కు చేరుకున్నాడు.



పేరు : **కె. సరోజ**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు

అంశం :

# కందుకూరి వీరేశలింగం

## కందుకూరి వీరేశలింగం

### కందుకూరి జీవితం - సాహిత్యం :

ఆధునిక తెలుగు సాహిత్యంలో పాశ్చాత్య సాహిత్యాల్లోని ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని అన్ని సాహిత్య ప్రక్రియల్ని తెలుగులోనికి ప్రతిభావంతంగా తెచ్చిన రచయిత కందుకూరి 1848-1919. అని తెలుస్తునన్నది. దీని మూలంగా తెలుగు సాహిత్యంలో పరిణామ దశనుండి వికాసం దశకు వచ్చిందని తెలుస్తుంది.

వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16వ తేదిన రాజమహేంద్రవరములో పుట్టారు. పున్నమ్మ. పున్నమ్మ సుబ్బరాయుడు దంపతులకు జన్మించాడు. 1919 మే 27 మరణించాడు. ప్రసిద్ధి కెక్కిన సంఘ సంస్కర్త రచయిత సాధించిన విజయాలు రావు బహద్దూర్ బిరుదు వచ్చింది. 1853లో అక్షరభ్యాసం వేయడానికి వీదిబడిలో చేరారు. ఆబడి పంతులు పులిపాక ఆమ్మిరాజు వీథిబడి గోపాలస్వామి ఆలయంలోవుండేది. మొదట అక్షరాలు, గుణింతాన్ని నేరుక్చికొని ఈ వీథిబడిలోనే ఎక్కాలు కూడా నేర్చుకున్నారు. ఆటు తర్వాత ఇంకొక వీథి బడిలో చేరారు. ఇది తిరుమెళ్ళవారి యింటిలో వుండేది. ఇక్కడే వీరేశలింగం బాల రామాయణం, ఆమర నిఘంటువు రుక్మిణిశతకం, కృష్ణశతకం, ఆంధ్ర సామ సంగ్రహం వల్లే వేశారు. 1856లో పంతులుగారికి ఉపనయనం జరిగింది. 1860లో బ్రిటిష్ వారి మండల పాఠశాలలో ఇంగ్లీషు నేర్చుకోవడానికి చేరారు. 1861లో రాజ్యలక్ష్మిమ్మతో పంతులు గారి వివాహం జరిగింది. 1867లో వీరేశలింగం పంతులు కేశవ చంద్రసేన్ ఉపన్యాసాలు చదివి, పాఠశాలల్లో ఆత్మూరి లక్ష్మీన్న సింహం భోధనలువిని, బ్రహ్మమత ప్రభావితులయ్యారు. 1868-69 మధ్యకాలంలో కవిత్వం చెప్పడానికి పూనుకొని రెండు శతాకాలు రచించాడు. 1870లో సర్వ కళాశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులలయ్యారు. ఆ సమయంలోనే కొన్ని పత్రికలకు రచనలు వ్రాస్తుండేవారు. ఇదే కాలంలో శుద్ధాంధ్ర నిరోష్ఠ నిర్వచని నైషదం వంటి గ్రంథాన్ని రచిస్తుండేవారు.

1871లో రాజమహేంద్రవరములో బ్రిటిష్ వారి మండల పాఠశాలలో సహా మోపాధ్యాయ పదివలో చేరాడు. 1872లో రెండవ తరగతి భాషాంతరీ కరన్ని పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.

### ఉద్దేశ్యం :

ఆధునికాంధ్ర సాహిత్యంలో స్త్రీ సంస్కరణను గురించి తెలుపడం, కందుకూరి వీరేశలింగం జీవిత సాహిత్యాన్ని సంగ్రహంగా తెలుపడం, కందుకూరి స్త్రీ సంస్కరణ దృక్పదాన్ని సాహిత్యం వైశిష్టాన్ని తెలుపటవిదం, ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణను గూర్చి పేర్కొనడం.

### తెలుగు సాహిత్యం - స్త్రీ సంస్కరణం :

తెలుగు సాహిత్యంలో క్రీస్తుశకం 1857సం. తరువాత ఆధునిక సాహిత్యమనేది ఆరంభమైంది. అంతకు పూర్వమున్న తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియల్లో ఆయా గ్రంథాల్లో స్త్రీని భోగ వస్తువుగా పేర్కొన్నారు. రచయితలకు స్త్రీ కేవలం వంటింటి కుందేలుగా పిల్లల్ని కనే యంత్రంగా పేర్కొనే భావనే వుండేది. ప్రాచీన సాహిత్యంలోని ప్రబంధ ప్రక్రియలలోను స్త్రీని అనేక మంది కవులు రకరకాలుగా పొడిగారు. అందులోని స్త్రీని ఒక విలాస వస్తువుగా అందమైన వస్తువుగానే భావించి వివిధ వర్ణనలతో అనేక రకాలుగా రచించడం వుంది. దీనిలో ఆ

రచయితల, ఆనాటి వారి భోగలలాల సత వ్యక్తం అవుతుంది. ఆధునిక కాలంలోనే స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చాయని తెలుస్తుంది. సమాజం మారుతున్నది దిన్ని బట్టే పరిణామ దశలో మత సంస్కరణలతో పాటు సంఘ సంస్కరణం మొదలైనది. సాహిత్యంలో స్త్రీని చిచిత్రించే విధానంపై మార్పును తీసుకొని వచ్చింది గౌరవ భావనతో స్త్రీని రచనల్లో పేర్కొనటం ప్రారంభమైనది.

భారతదేశంలో ఆంగ్ల విద్యా వ్యాప్తి వలన కొత్త చట్టాల వలన రాజారామోహన్‌రామ్ లాంటివారు. ఆనాచారమైన సతీ సహగమానాన్ని నిషేదించారు. ఇదే కాలంలో బ్రిటిష్ వారు కూడా స్త్రీ స్వేఛ్ఛ కోసం సంస్కరణలతో కూడిన చట్టం కూడా చేసింది. జాతీయోద్యమకాలంలో మహాత్మాగాంధీ స్త్రీ స్వాతంత్ర్యాన్ని గూర్చి అనేక సందర్భములలో తెలిపారు. తాగుడుకు బానిసైన మగవారిని కల్లుమా ప్రభోదించడం కూడా వున్నది. ఉన్నపలక్ష్మి నారాయణ రచించిన మాలపల్లినవలలో జాతీయోధ్యమ ప్రభావం సంఘ సంస్కరణం అనేక కోణాల్లో కనిపిస్తాయి.

కందుకూరి వీరేశలింగం సమకాలీన సంఘంలో అనేక మార్పులు తెచ్చారు. వీరి తరువాత వచ్చిన ఆధునిక కవుల సాహిత్యంలోను సంస్కరణాభిలాష వ్యక్తం అవుతుంది. స్త్రీజనోద్ధరణ కోసం కందుకూరి ఎన్నో సంస్కరణల్ని ప్రతిపాదించి, వాటిని సక్రమంగా ఆచరించి, అందరికి మార్గదర్శకుడిగా వుండటం వారి జీవిత సాహిత్య నేపధ్యంలో కనిపిస్తుంది.

1980లో వ్యవహార ధర్మబోధిని అనే 'ప్లీడరు' నాటకాన్ని వినోదం కోసం, విజయనగరం మహారాజా గారి బాలికా పాఠశాలలో విద్యార్థులచే ప్రదర్శించేశారు. అదే సం. కళాశాల విద్యార్థులతో ఒక నాటక సమాజాన్ని స్థాపించారు. శ్రీహర్షుని 'రత్నావళి' అనువాదాన్ని షేక్స్‌పియర్ "ది కామెడీ ఆఫ్ ఎర్రర్స్" అనే నాటకానికి అనువాదమయిన చమత్కార రత్నావళిని విద్యార్థులచే ప్రదర్శింపచేశారు. నాటక ప్రదర్శనంలో కూడా సంఘ సంస్కార ప్రయోజనాన్నే ఆపేక్షించారు. హస్య సంజీవిని మొదటి భాగంలో పందిమ్మిది ద్వితీయ భాగంలో పదహారు ప్రహసనాలు వున్నాయి. హాస్య సంజీవిని తృతీయ భాగంలో ఎనిమిది ప్రహసనాలున్నాయి. ఈ ప్రహసనాల్లో లోకొత్తర వివాహము, నవ నాగరికలు, బహు భార్యత్వము స్వర్గలోక సుఖము, లక్కగోదె, వినో తరంగిణి మొదలైన ప్రహసనాలు వున్నాయి.

1857లో వీరు నాటక రచనకు పూనుకున్నారు. 1894 చివరి నాటకాన్ని రచించారు. ఆంగ్ల రూపకాలను వాదంతో నాటక రచనని ప్రారంభించారు. 1875లో అభిజ్ఞానశాకుంతలము. అనువాదంతో ఆంధ్ర రూపక రచన ప్రారంభించారని కొందరు చెప్పారు. మొదట షేక్స్ ఫియర్ 'దికామెడీ ఆఫ్ ఎర్రర్స్' అనే నాటకాన్ని అనువాదించారు. తరువాత వీనీసు వర్తక చరిత్రం రచించారు. ఇది మార్చెంట్ ఆఫ్ వినీస్ నాటకానికి అనువాదం, 1875 నుంచి 1880 వరకు వీరు నాటక రచనా పద్ధతులలను అన్వేషిస్తూ ప్రయోగాలు జరుపుతుండేవారు. 1880 చమత్కార రత్నావళి, రత్నావళి అనే నాటకాల్నిన పూర్తి చేసివాటిని ప్రదర్శించారు. దక్షిణ గోగ్రహణము అనే దాన్ని 1885 వెలువరించారు, 1886లో సత్య హరిశ్చంద్ర నాటకం వెలువడింది. సంస్కృత నాటకానువాదదాల్లో చివరిది ప్రభోద చంద్రోదయం. వీరేశలింగం మొత్తం 12 నాటకాన్ని సంపూర్ణంగా వ్రాసారు. ఇవే కాక మహారణ్య పురాధిపత్యం, తిర్యక్‌ని ధ్వన్మహసభ, మూషికాసుర విజయం అనే ప్రహసనాల్ని నాటక సంపుటాలోన్నే చేర్చారు. పంతులుగారు రచించిన నాటకాల్ని ఈ క్రింది విధంగా విభజించవచ్చు.




పేరు : **ఆర్. పద్మావతి**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు


అంశం :

# చేమకూర వెంకటకవి విజయ విలాసం ఇంద్ర ప్రసస్థపురీ వైభవం

**చేమకూర వెంకటకవి విజయ విలాసం - ఇంద్రప్రస్థ పురీ వైభవం**

చేమకూర వేంకటకవి 'విజయవిలాసం' అనే మహత్తర కావ్యాన్ని రచించాడు. విజయుడు అంటే అర్జునుడు. అర్జునుడికి పది పేర్లు ఉన్నాయి. అవి 1. అర్జునుడు, 2.ఫల్గునుడు 3.పార్థుడు 4.కిరీటి 5.శ్వేతవాహనుడు 6.బీభత్సుడు 7.విజయుడు 8.కృష్ణుడు 9. సవ్యసాచి, 10. ధనుంజయుడు. పిడుగు పడినప్పుడు ఈ పదిపేర్లను పలిస్తే పిడుగు మన మీద పడదనే నమ్మకం మనపెద్దల కాలం నుంచి ఉంది. అర్జునుడంతటి వాడు అన్నమాట. ఈ కావ్యమెంత గొప్పదో దీన్ని బట్టి చెప్పవచ్చు. అదే విధంగా 'విలాసం' అనే మాటను కూడా వివరించాలి. స్త్రీల శృంగార చేష్టలలో విలాసమనేది ఒకటి. అది స్త్రీల నుంచి పురుషులకు కూడా ప్రాకింది. వస్తువులకు కూడా ప్రాకింది. విలాసవనం, విలాసమందిరం, విలాస మేఖల (బడ్డాణం) లోకంలో పైలాపచ్చీసుగా తిరిగే పురుషులకు కూడా వాడొక 'విలాస పురుషుడు' అనడం వింటూ వుంటాం. ఈ లివాస శబ్దం తరువాత క్రమేణా కొన్ని వాక్యాం పేర్ల చివర కూడా కనిపిస్తుందని విశ్వనాథ సత్యనారాయణగారు ఈ కావ్యం పీఠికలో చెప్పారు.

కొంత ఉపమాలంకారాలు, ఉత్ప్రేక్షాదులు వీటిని పురస్కరించుకొని శ్లేషలు, యమకాలు, లోకోక్తులు, వీటిని త్రిప్పి త్రిప్పి కొత్త కొత్తగా చెప్పే కవులు ఉన్నారు. కవిత్వాన్ని ఒక దృష్టిలో చూస్తే ఈకల్పనలు తక్కువైనవి కావు. ఇలాంటి వర్ణనలు చేయడంలో ప్రధానమైన వారు కొందరు కవులు ఉన్నారనుకుంటే వాళ్లలో రెండవ వాడు మన చేమకూర వెంకటవి మొదటి వాడు వసుచరిత్రకారుడు. అందువల్ల దీన్ని 'పిల్లలశివసుచరిత్ర' అని పిలువవచ్చునని విశ్వనాథ వారంతటి వారన్నారు.

ఇటువంటి కల్పనలలో చమత్కారాలు చెయ్యడానికి యోగ్యమైనవి కొన్ని ఉన్నాయి. ఉద్యానవనం, వసంతకాలం చిలువులు, తామమరపూలు, వెన్నెల, చల్లనిగాలి, స్త్రీ అవయవాలు సంభోగ శృంగారం, పడకగది మొదలైనవి. ఇలాంటి వాటి విషయంలో తెలుగు భాషలో ఒక శబ్ధ సముదాయముంది. అక్కడికి వచ్చేటప్పటికి ఆ శబ్దాలే వస్తాయి. అవన్నీ అందమైన శబ్దాలు. శబ్దాలను వసుచరిత్రకారుడు సమృద్ధిగా వాడాడు. ఈ వేంకటకవి అంతకంటే ఎక్కువ సొగసుగా, ఒడుపుగా ఒయ్యారంగా వాటిని వాడాడు. మరికొన్ని కొత్త శబ్ధాలను కూడా తెచ్చాడు.

అక్కడ తోటలలో కనిపిస్తున్నటువంటి పోకమ్రాకుల వంటివి కర్పూరపు అరటిచెట్ల వంటివి మరి ఎక్కడా కనిపించవు. దీన్ని బట్టి ఆతోటలు లెంత ఆకర్షణీయంగా ఉన్నాయో ఊహించుకోవచ్చు ఆనహరంలోని ముత్యాలు సౌధపంక్తుల సొరును వర్ణించాలకునే వాళ్లకు నోయి నోళ్లు ఉంటే గాని సాధ్యం కాదు.

ఇది చక్కని సంభావనాలంకారం వివక్షితార్థసిద్ధి కోసం ఇది ఎట్లయిన యెడలనని ఊహించడం సంభావనాలంకారం. ఇక్కడ కూడా వేయి నోళ్లు ఉంటేకాని వక్కచెట్ల తోటలను, కర్పూరపు తోటలను వర్ణించడం సాధ్యంకాదు. వేయినోళ్లు ఉన్నవేళ్లే వర్ణించగలరు. అని ఊహించడం జరిగింది కాబట్టి ఇది 'సంభావనాలంకారం' అయింది. సంభావన మంటే ఊహ అని అర్థం.

ఇంద్రప్రస్థపురంలోని ఇళ్ళు, ఇంటి ముంగిళ్ళలో ముగ్గులు మొదలైన వాటిని కవి అద్భుతంగా ఈ క్రింది పద్యంలో వర్ణించాడు.

ఉ. ఆణి మెఱుగు ముత్తెపు టొయాంపు ముగ్గులు, రత్నదీపికా
శ్రేణులు, ధూపవాసనలు, హృద్య నిరంతర వాద్య ఘోషము
ఘ్రాణ బొసంగ బ్రోలు మిగులన్ కనివిం దొనరించునిత్యక
ల్యాణము పచ్చతోరమునై జనులందఱు నుల్లసిల్లంగన్ 1-18.

ఇంద్రప్రస్థపురంలోని ప్రజలందరూ ఉల్లాసంగా ఉంటారు. వారి ఇళ్ళు ఎప్పుడూ నిత్యకళ్యాణం పచ్చతోరణంలాగా ఉంటాయి. ఇళ్ళ ముంగిళ్ళలో వేసిన చిత్ర విచిత్రాలయిన ముత్యాల ముగ్గులు, రత్నదీపికాశ్రేణులు, ధూపవాసనలు, నిరంతరమూ హృద్యమైన వాద్య ఘోషలు, చూడడానికి కన్నువిందుగానూ, వినడానికి చెవుల కింపుగానూ ఉండి ఎంతో ఆకర్షణీయంగా ఆనగరం కనబడుతోంది.

ఇక్కడ ఆ నగర వైభవం ఎంతో ఉదాత్తంగా వర్ణించబడింది కాబట్టి ఇది 'ఉదాత్తాలంకారం' అవుతుంది. సమృద్ధి అంటే సంపపదాదుల ఉత్కర్షను ఉహించడం జరుగుతుంది. ఇక్కడ నిత్య కళ్యాణం పచ్చతోరణం లాగా ఆ నగరం ఎంతో ఉత్కర్షగా వర్ణించబడింది కాబట్టి ఇది ఉదాత్తాలంకారం అయింది.

ఈ విధంగా చేమకూర వేంకటకవి ఈ 'విజయ విలాసం'లో 'ఇంద్రప్రస్థపురీ వైభవం' ఘట్టంలో దాదాపు ప్రతి పద్దంలోనూ ఆ నగర వైభవాన్ని సమృద్ధిని ఉత్కర్షగా వర్ణించాడు కాబట్టి ఉదాత్తాలంకారం ఉంది. ఆ ఉదాత్తాలంకారానికి ఆ నగరంలోని యువతీయువకుల రసికతను కూడా చమత్కారంగా కవి వర్ణించిన విధానం పాఠకుల్ని ఆకట్టుకుంటుంది.

**ఇంద్రప్రసస్థపురీ వైభవం :-**

ఇంద్ర ప్రస్థపురంలో చాలా ఎతైన మేడలు ఉన్నాయి. ఆ మేడల మీద బాలికలు గుజ్జనగూళ్ళు వండుతూ ఉంటారు. చంద్రునితో ఉన్న కుందేలును రెమ్ముదమనుకుంటారు. ఈ 'రెమ్మట' శబ్దాన్ని ఈ కవి ప్రయోగించాడు. "వీడు వంటయింటి కుందేలు ఎచ్చటికి పపోమనులే" అని వాళ్ళు ఊరకుంటారు. ఆ ఊరిలో వలినాలి తెమ్మెరలు ఉన్నాయి. చల్లని నాలి గాలులు. "నాలి ముచ్చు" అంటారు. అని పెండ్లి నడపులు నడపునట! దానికి ఒక శృంగార భావకల్పనం.

శా. చంద్రప్రస్తర సౌధ భేలనపర శ్యామాకుచద్వంద్వని
స్తంద్ర ప్రత్యహలిప్త గంధ కలనా సంతోషిత ద్యోధునీ
సాంద్ర ప్రస్ఫుట హాటకాంబురుహ చంచచ్చంచరీ కోత్కరం
బింద్రప్రస్థ పురంబు భాసిలు రమాహేలా కళావాసమై
ధర్మరాజు భూలోకానికి ఇంద్రుడై రాజ్యమేలుతూ ఉండాగా

ఇంద్రప్రస్థపురం అమమరావతిని మించి జగత్ప్రసిద్ధి గాంచింది. అక్కడి మేడలన్నీ చంద్రశిలలతో నిర్మితమై, ఆకాశాన్ని అంటే గోపురాలతో చూడటానికెంతో ముచ్చటగా ఉంది.

ఉ. ద్వారక ముద్దు చెల్లెలట తన్నగరీమణి; సృష్టి అన్నిటం
దేరుగడైనచో నిదియ నౌర్శుల మేరని యెంచిచేసెబో
ధారుణి విశ్వకర్మ; గుణి దానికి నెక్కడ నీడలేని సిం
గారము గల్గుటందు వెనుకన్ సృజియింపక యుండుటేసుమే.




పేరు : **జి. రేవతి**

తరగతి : యం.ఎ. తెలుగు ప్రథమ సంవత్సరం

ఉస్మానియ కాళాశాల, కర్నూలు


అంశం :

# అభివ్యక్తి నైపుణ్యాలు

## అభివ్యక్తి నైపుణ్యాలు (కమ్యూనికేషన్ స్కిల్స్)

**పరిచయం :**

డా. పి.వి.సుబ్బారావు 1950 ఫిబ్రవరి 12వ తేదిన ప్రకాశం జిల్లా బండపాలెం గ్రామములో అతి సాధారణ కుటుంబంలో జన్మించారు.

1972 తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ. తెలుగు పట్టా పొందారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి "అనిశెట్టి సాహిత్యను శీలనం" పై పరిశోధించి పి.హెచ్.డి.డిగ్రీ 1993 పొందారు.

1997 ఆగస్టు నుండి చిలకలూరిపేట సి.ఆర్.కళాశాలలో లెక్చరర్గా రీడర్గా శాఖాధిపతిగా వివిధ హోదాల్లో 35 సంవత్సరాలు పని చేసి పదవి విరమణ చేశారు.

1994 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపక అవార్డు పొందారు.

వివిధ సాహిత్య పత్రికల్లో దాదాపు 100 ప్రామాణిక వ్యాసాలను ప్రచురించారు.

**అభివ్యక్తి నైపుణ్యాలు :**

నిరంతరం అభ్యాసం ద్వారా ముఖాముఖి సంభాషణల ద్వారా అభివ్యక్తి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు. అభివ్యక్తి నైపుణ్యములు లేని లోటును ఈ క్రింది సూత్రాల ద్వారా అధిగమింపవచ్చు.

1. గ్రహణత 2. సంక్షిప్తత 3. విశ్వసనీయత

4. నియంత్రణ 5. లౌకిక దక్షత

**అభివ్యక్తి నైపుణ్యాలు నేర్చే పద్ధతులు :**

ఈ క్రింది నాలుగు పద్దతులు ద్వారా అభివ్యక్తి నైపుణ్యాలను అలవడతాయి. వీటిని ఆంగ్లములో L.S.R.W పద్ధతులు అంటారు.

1) శ్రవణ నైపుణ్యాలు 2) భాషణ నైపుణ్యాలు

3) పఠన నైపుణ్యాలు 4) వ్రాతా నైపుణ్యాలు

విటిలో శ్రావణ, భాషణ నైపుణ్యాలను "ధ్వని సహిత్య నైపుణ్యాలు", పఠన వ్రాత నైపుణ్యాలను "లిపి సాహిత్య నైపుణ్యలనీ" వర్గీరించవచ్చు.

అభ్యవ్యక్తి నైపుణ్యాలకు ప్రధాన వాహిక, శ్రవణం శ్రద్ధలో ఏకాగ్రతగా వినగలగడం ఒక కళ. శ్రమణానికి ఏకగ్రత అవసరం. నిరంతర సాధన ద్వారా ఎకాగ్రత సాధించడం ప్రాథమిక విషయం, వినడంలో ఏకాగ్రతలో పిస్తే అవగాహన లోపం కలుగుతుంది.

**శ్రవణంలో పాటింపవలసిన నియమాలు :**

1. ఏకాగ్రతలో వినడం
2. శరీరాన్ని అదుపులో ఉచివినడం
3. కళ్లతో వినడం
4. చెవులతో వినడం
5. హృదయంతో వినడం
6. నోటిని తెరవకుండా వినడం

**శ్రోత ప్రవర్తన నియమాలు :**

1. మధ్యలో ప్రసంగాన్ని అడ్డుకోరాదు
2. వక్త యొక్క ప్రవర్తన మనోభావాలను చూచి ఆ గౌరవంగా విమర్శించరాదు.
3. తన అహంకారం ఆడంబరం చూపరాదు.

**2. భాషణ నైపుణ్యాలు**

వక్త ఔచిత్యంతమైన సంభాషణలను నైపుణ్యాంతో రూపొందించుకోవాలి, శ్రోతలకు ఆకర్షణీయంగా సందర్భోతంగా, సమయస్ఫూర్తింగా, భావాణ నైపుణ్యాలన్ని మార్చి వినసోంపుగా మాట్లాడాలి, మకరందపు ఊటల వంటి మూత్యాల మటలవంటి, మాటలను వక్త మట్లాడాలి.

**భాషణ నైపుణ్యాల్లో పాటింపవలసిన నియామాలు:**

1. భాషణ, స్పష్టంగా, శ్రావ్యంగా, సరళంగా, ధారళంగా ఉండాలి.
2. సుభాకంపం లేకుండా ధైర్యంగా మాట్లాడాలి.
3. నెహ్రూ, వివేకానంద, సి.నా.రె. జాషువా వంటి వారి ఉపన్యాసాలను అదర్శంగా తీసుకొని యువకులు మాట్లాడాలి.

**3. పఠన నైపుణ్యాలు :**

ప్రగతికి మూలం, పుస్తతకపఠనం, పుస్తకాలు విజ్ఞాన వినోదాలను అందిస్తాయి, పుస్తకం పఠనం వల్లనే, మేధావులు రూపొందారు. ఇన్నో నెన్ను నుండి ఇంటర్‌నెట్ వరకు ప్రగతి అన్నది. పుస్తకం పఠనం వల్లనే సాధ్యమయ్యింది.

గాంధీజీ అంబేద్కర్, కందకూరి, రాధాకృష్ణన్ వంటి వేధావులు, పుస్తకం పఠనం వల్లనే అపారమైన పరిజ్ఞానాన్ని సంపాదించారు.

**పుస్తక పఠనంలో నైపుణ్యాలు పెంపొందించుకొనే మార్గయాలు:**

1. పుస్తక పఠనంలో ఏకాగ్రత, చిత్తశుద్ధి అవసరం
2. కలకాలం చదివి గుర్తించుకోదగిన పుస్తకాలే చదవాలి.
3. యువకులు పోటి పరిక్షలకు, క్రొత్త పుస్తకాలు జనరల్ నాలెడ్జ్ గ్రంథాలు చదవాలి.

**4. లేఖన వ్రాత నైపుణ్యాలు :**

ఏ భాషలోనయినా వ్రాసే అక్షరాలు ఆకర్షణీయంగా చూడముచ్చటగా ఉండాలి. చదవాలని అనిపించాలి సంక్షిప్తత, సృష్టతలను సాధించాలంటే రచయిత మంచి సాధన చేయాలి, వ్రాని విషయాన్ని ఓపికగా పదే పదే శ్రమించి మెరుగులు దిద్ధాలి.

**లేఖన నైపుణ్యాంలో పాటింపవలసిన నియమాలు :**

1. రచన విషయం, స్పష్టంగా, సంక్షిపంగా ఉండాలి.
2. అనవసరం విషయాలతో కేజీల కోద్ది పేజిలు నింపరాదు
3. శైలి, సరళంగా స్పష్టంగా, అకర్శణీయమైన శైలి అవసరం

**ముగింపు:**

యువుకలు, "శ్రమణ, భాషణ, పఠన, లేఖన నైపుణ్యాలు" పెంపొందించుకొన్ని వ్యక్తిత్వం వికాసాన్ని రూపొందించుకోవాలి.

"అభివ్యక్తి నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుతుంది.

# అమ్మ ప్రేమ

కె.సంతోష్
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

మా అమ్మ చూపు
ఏ కష్టానైన ఎదిరించగల ధైర్యానిస్తుంది

మా అమ్మ నవ్వు
ఏ బాధనైన మరిపించగల సంతోషాన్నిస్తుంది
మా అమ్మ స్పర్శ
ప్రపంచన్నే జయించగల నమ్మకాన్నిస్తుంది

అలాంటి మా అమ్మ కల్లలో
కన్నీళ్ళు రాకుండా చూసుకోవాలన్నదే నా ఆశ
నున్న యువరాజుల చూసుకునే మా అమ్మను
ఎప్పటికి మహారాణిలా చూసుకోవలన్నాదే నా కల
మరి ఎప్పుడువస్తుందో నా కల నిజమయ్యే వెల
నీ రుణం తీర్చుకోలేను కాని
నీకు సంతోషాన్ని ఇవ్వగలను అమ్మ     సంతోష్



బి.గీతాంజలి
యం.ఎ., తెలుగు
నెం.24
రెండవ సంవత్సరము.

# అమ్మ ఆప్యాయత

భూమిపై అవతరించిన ఓ దేవాతామూర్తి "అమ్మ"
బిడ్డకు జన్మను ప్రసాదించగల ఓ కరుణామూర్తి "అమ్మ"
ఈ ప్రపంచంలో మనల్ని చూడక ముందే ప్రేమించేది "అమ్మ"
అందం, మనస్సును చూడకుండా ప్రేమించేది "అమ్మ"
చిరునవ్వుతో నిందలను భరించేది "అమ్మ"
తన సంతోషాన్ని మనలో చూసుకునేది "అమ్మ"
కల్మషం లేని ప్రేమను అందించేది "అమ్మ"
అను క్షణం మన క్షేమాన్ని కోరేది "అమ్మ"
అమృతం కన్న తియ్యనైన పలుకు, అపురూపమైన కావ్యం "అమ్మ"
తెలుగు భాషలో మనం నేర్చుకునే తొలి పలుకు "అమ్మ"
గుడిలేని దైవం, నాగుండే పలికే ప్రతి పలుకు "అమ్మ"

యుగాలు మారిన, యుగ ధర్మాలు మారిన ఎన్నడు మారని ప్రేమ
"అమ్మ ప్రేమ"

# స్నేహ బంధం

యం.మాణిక్యమ్మ
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

1. మాటలతో పుట్టి
చూపులతో మొదలైయ్యేది
కాదు స్నేహ మంటే
మనసులో పుట్టి
మట్టిలో కలిసేంత వరకు
తోడుగా ఉండేది స్నేహం

2. జ్ఞాపకాలు ఎప్పటికి మిగిలే వుంటాయి అవి
అంత తేలికగా మన నుండి విడిపోవు
అలాగే ఒకరికోసం ఒకరు అన్నట్లుగా వుంటే
నిజమైన స్నేహితులు ఎప్పుడు వీడిపోరు

3. నా ఆశకు శ్వాస నీ స్నేహం
నా ఊహకు ఊపిరి నీ స్నేహం
నా తనువుకు ప్రాణం నీ స్నేహం
నా నడకకు గమ్యం నీ స్నేహం
అందరికి ఆదర్శం మన స్నేహం

# <u>ప్రేమ</u>

కె.రాము
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

నిన్ను ప్రేమించడం నా తప్పు అయితే
నేనిలా ఏడ్చేవాన్ని కాదు

నీను తలుచుకోవడమే నా తప్పు అయితే
నేను ఇలా ఈ రోజు ఓంటరివాన్ని అయ్యే వాడిని కాదు
ప్రాణంగా ప్రేమించిన పాపానికి
నాకు ఊపిరి లేకుండా చేశావు

దేవుడితో సమానంగా ఆరాధించిన పాపానికి
దేవుడి మీదే అసహ్యం తెప్పించావు
కన్నీటితో నిన్ను వెతికిన పాపానికి నా కళ్ళే లేకుండా చేశావు
నీతో వెలుగులోనికి వచ్చిన నా జీవితానికి అందరు వున్న అనాధ అన్న
భావన తెప్పించావు
ఇలా నడి మధ్యలో వదిలేసి ఓంటిరిని చేసి వెళ్ళిపోయావు
అయిన చావులో కూడా నువ్వు పిలిస్తే రావాలని వుంది
చచ్చేలోపు అయిన పిలుస్తావని నా గుండే ఆశగా ఎదురుచూస్తుంది
ఎందుకిలా అనిపిస్తుందో తెలియదు కాని
నువు కావాలనిపిస్తుంది.

## తెలుగు మాధుర్యము

తెలుగు కవుల కవితలు జీవితాలకు వెలుగు బాటలు.
తెలుగు కవుల నోటి మాటలు స్వాతి ముత్యపు జల్లులు.
తెలుగు దేశమందు కురిసేను కవిత వసంతాలు
వారు చూపించేవి జీవితపు బాట ప్రతి యువతకు వెలుగు బాట
ప్రతి దేశం తెలుగు సాహిత్యమునకు చేసేను సలాం!
వారి నోటి మాటలలో ఉంది ముత్యాల పంటా
తెలుగు కవితలు వారి నోట నుంచి జాలు వారమని
వారి నోటి మాటల ద్వారా భాష్యాల జల్లు కురిసిందని.
వారి వల్ల దేశం వికసిస్తుందని, మా ఉపాధ్యాయుల ద్వారా
అది ఇంకా సశ్యశ్యామలంగా మారుతుందని మా నమ్మకం.

## అమ్మ ప్రేమ అమృతం....

ఎంత కమ్మనైనది అమ్మ పదం
ఎంత గొప్పగున్నది అమ్మ గుణం
నవమాసాలు మోసి కడుపున నన్ను పెంచి
ఊపిరి పోసి తన రూపమంటు
కోవెల, కోరని పూజలే చేయని ఇలలో
కనిపించే దైవమే అమ్మంటే!

...డి. రాజేశ్వరి
ఎం.ఏ., తెలుగు 2వ సం॥

## ప్రేమ:

రెండు హృదయాల కలయిక ప్రేమ
కంటికి కనిపించనిది ప్రేమ
ఒకరితో ఒకరిని ముడి వేసేది ప్రేమ
వెలకట్ట లేనిది ప్రేమ
మాటల్లో చెప్పలేనిది ప్రేమ
మనసుకు మాత్రమే అంకితమైనది ప్రేమ
చనిపోయినా కూడా జ్ఞాపకంగా నిలిచి ఉండేది ప్రేమ
రంగు రుచి వాసన లేనిది ప్రేమ
కుల మత బేధం లేనిది ప్రేమ
పాలకన్నా స్వచ్ఛమైనది ప్రేమ
చీకటిలో వెలుగులు నింపే దీపం ప్రేమ
నింగి నేలను ఏకం చేసేది ప్రేమ
త్యాగాన్ని చేసేది ప్రేమ
విషాన్ని అమృతంగా మార్చేది ప్రేమ.

పి. శ్రీవాణి
ఎం.ఏ., తెలుగు 2వ సం॥

డి. బ్రహ్మయ్య
యం.ఏ. తెలుగు
ద్వితీయ సంవత్సరము

# బ్రహ్మాస్త్రాలు

కుదిరితే పరిగెత్తు.. ,
లేకపోతే నడువు...
అదీ చేతకాకపోతే...
పాకుతూ పో.... ,
అంతేకానీ ఒకే చోట అలా కదలకుండా
ఉండిపోకు...

ఉద్యోగం రాలేదని,
వ్యాపారం దెబ్బతినిందని,
స్నేహితుడొకడు మోసం చేశాడని,
ప్రేమించినవాళ్ళు వదిలి వెళ్ళి పోయారని
...
అలాగే ఉండిపోతే ఎలా?

దేహానికి తప్ప
దాహానికి పనికిరాని ఆ సముద్రపు కెరటాలే
ఎగిసి ఎగిసి పడుతుంటే...
తలుచుకుంటే...
నీ తలరాత ఇంతే అన్నవాళ్ళు కూడా...
నీ ముందు తలదించుకునేలా చేయగల
సత్తా నీది,
అలాంటిది ఇప్పుడొచ్చిన ఆ కాస్త కష్టానికే
తల్లొంచేస్తే ఎలా?

సృష్టిలో చలనం ఉన్నది ఏదీ
ఆగిపోకూడదు...,
పారే నది..,
వీచే గాలి...,
ఊగే చెట్టు...,
ఉదయించే సూర్యుడు....
అనుకున్నది సాధించాలని నీలో కసికసిగా
ప్రవహిస్తుందే ఆ నెత్తురుతో సహా....,,
ఏదీ ఏదీ ఆగిపోడానికి వీల్లేదు..

లే...
బయలుదేరు...
నిన్ను కదలనివ్వకుండా చేసిన ఆ
మానసిక బాధల సంకెళ్ళను తెంచేసుకో
... ,
పడ్డ చోటు నుండే పరుగు మొదలుపెట్టు...

నువ్వు పడుకునే పరుపు...
నిన్ను చీదరించుకోకముందే బద్ధకాన్ని
వదిలేయ్... ,

నీ అద్దం....
నిన్ను ప్రశ్నించకముందే సమాధానం
వెతుక్కో... ,

నీ నీడ నిన్ను వదిలేయకముందే
వెలుగులోకి వచ్చేయ్..

మళ్ళీ చెప్తున్నా....!
కన్నీళ్ళు కారిస్తే కాదు....
చెమట చుక్కని చిందిస్తేనే చరిత్రను
రాయగలవని తెలుసుకో ..!

చదివితే ఇవి పదాలు మాత్రమే,
ఆచరిస్తే...
అస్త్రాలు...

# అమ్మ ఒడి చల్లనైన గుడి

కె.గంగావతి
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

అమ్మ ఓ అమ్మ ఈ లోకాన్ని చూడక ముందే
నీ గర్భంలో నేనున్నాను
అమ్మగర్భాన్ని ఒక గుడి అనుకున్నా
తీరా బయటికి వచ్చాక నన్ను ఎంతో గారాభాంతో
ఎంతో ప్రేమతో నన్ను పెంచావు
నేను తప్పుచేసేటప్పుడు మందలించావు
నేను భాదపడేటప్పుడు నీవు ఓదార్చావు
ఇంత ప్రేమ చూపే నీవు
ఎవరో చేసిన తప్పుకు నన్ను బలిచేశావు
ఎందుకమ్మ ఇలా చేశావు
నేను పుట్టక మునుపే నన్ను చంపేసి ఉండుంటే
నాకు ఈ లోకం గురించి అసలే తెలియకుండేది కదా!
ఈ పాడులోకం గురించి అంతకన్నా తెలిసేది కాదు కదా!
నన్ను నీ చల్లనైనా గర్భంలో కనిమోసినందుకు చంపే
హక్కు నీకు ఉంది కదామ్మ.
నన్ను లాలించి, పాలించిన చేతుల్లోనే కనుమూసి నందుకు హాయిగా ఉందమ్మా

# ప్రేమ

యం. మీనాక్షి
యం. ఎ. తెలుగు
ద్వితీయ సంవత్సరం

❖ సృష్టిలోని తియ్యని పదం
మధురమైన ఆత్మీయ సరసం
మాటలకందని కమ్మని భావం
కెరటాలు ఎగిసి పడలేని తీరం
దగ్గరే ఉన్న చేరువ కాలేని దూరం
సఫలమైనా విఫలమైనా
చిరకాలం నిలిచిపోయే కమనీయ కావ్యం.....ప్రేమ

❖ పువ్వులు ఎన్నున్నా వాటికి పరిమళం నువ్వే
రంగులు ఎన్నున్నా వాటికి ఇంద్ర ధనుస్సు నువ్వే
రాగాలు ఎన్నున్నా వాటికి సప్తస్వరాలు నువ్వే
సృష్టిలో ఎందరున్నా నా మనస్సులో నువ్వే....ప్రియా

❖ నీ కన్నులలో కంటి పాపనవుతా
నీ పెదవులలో చిరునవ్వునవుతా
నీ గుండెలో సవ్వడి నవుతా
నీకోసమే నాజీవితమంతా

❖ గానం వీడని కోకిలలా
సంగీతాన్ని వీడని సరిగమలా
సముద్రాన్ని వీడని తీరంలా
ఆకాశాన్ని వీడని ధృవ తారలా
ప్రతి క్షణం గుర్తుకు వచ్చే నీ జ్ఞాపకాలిలా...

# నేస్తమా

యన్.శృతి
ఎం.ఏ.తెలుగు
ద్వితీయ సంవత్సరం

అమ్మ ప్రేమ మాధుర్యం
నాన్న ప్రేమ ధైర్యం
అన్న ప్రేమ చేతోడు
అక్క ప్రేమ ఓదార్పు
నేను ఉన్నా అనే భావనకు
నీవ్వు రేపు కాదా నేస్తమా...

చక్కరలోని తీపి కన్నా
పెరుగులోని కమ్మతానాన్ని కన్నా
వెన్నెలలోని చల్లదాని కన్నా
బోసి నవ్వులతో హాయిగా
ప్రతి క్షణం నీ దగ్గర ఉంటేనే నాకు మిన్న..

కళలు మార వచ్చు
కాలాలు మార్పు రావచ్చు
మనస్సు మారవచ్చు
మదిలోని ఆలోచనలు మారవచ్చు
మన.మనస్సు ఎప్పటికీ మారదు . .. .

యన్. శృతి
యం.ఎ. తెలుగు
క్రమ సంఖ్య: 41
రెండవ సంవత్సరము

# ప్రేమ ప్రేమ

ఒక అబ్బాయి ప్రేమిస్తే
గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాడు
గుర్తుకు వచ్చినప్పుడల్లా గుండెలు పగిలేలా ఏడుస్తాడు
అబ్బాయి ఏడిస్తే అమ్మాయిలా ఏడుస్తున్నావ్ అంటారు
ఏమీ అబ్బాయికి మనస్సు ఉండదా!
దెబ్బ తగలదా! కోరికలు ఉండవా! (ప్రేమ)

రోజా పువ్వు చూడడానికి అందంగా ఉంటుంది
కాని దాని చుట్టూ ఎన్నో ముళ్ళుంటాయి
అలాగే
అమ్మాయి చూడటానికి అందంగా ఉంటుంది
కాని ఆమె చుట్టూ ఎన్నో విషయాలు ఉంటాయి.
అందుకే
అమ్మాయి అందంకాదు మనస్సు చూసి ప్రేమించాలి. (ప్రేమ)

ఆకాశానికి చుక్కలు ఎంత అందమో
చెవులకు నీ మాటలు అంత అందము
చూపులకు కళ్ళు ఎంత అందమో
సాయం చేసే నీ గుణం అంత అందము
అన్నిటినీ మించి నా జీవితంలో
నీ స్నేహం ఉండటం ఎంతో ఆనందము (స్నేహం)

అందంతో పని లేకుండా
కులాలతో సంబంధం లేకుండా
మతాల గురించి పట్టింపు ఆలోచించకుండా
నిష్కలమైన మనస్సును ప్రేమించే బంధమే ప్రేమ (ప్రేమ)

చివరి క్షణం వరకు కోరికలు ఉండవా!
చీకటి నిండిన నా జీవితంలోకి
చిరు దీపమై నువ్వొస్తావ ప్రియా ! (ప్రేమ)

# ఏటి ఒడ్డున

ఎ. సుశీల
ద్వితీయ సంవత్సరము,
ఎం.ఎ. తెలుగు.

♦ ఏటి ఒడ్డున ఏం ఉంటుంది?
ఎవరో విడచి వెళ్ళిన నాలుగు కన్నీటి చుక్కలు
బాధతో విడచి వెళ్ళిన కొన్ని సంభాషణలు
జల జల పారే నీటి సవ్వడిలో
కలసి తడిసి పోయిన
కొంత పొడి దుఃఖం
ఏటి ఒడ్డున అంతకన్నా ఏమి ఉంటుంది ?

♦ ఏటి ఒడ్డున ఇంకా ?
ఎన్నో రంగుల గులకరాళ్ళు
మువ్వల శబ్దాలు మోసే పాదముద్రలు
నవరాత్రులలో చీకటిలో వెలిగే దీపాల కాంతులు
ఇంతకన్నా ఏటి ఒడ్డున ఏం ఉంటాయి?

♦ కన్నీళ్ళు మనకొస్తే కష్టం వచ్చినట్లు
మన కోసం వస్తే ప్రేమిస్తున్నట్లు.

పి. కృపామయి
యం.ఎ. తెలుగు
క్రమ సంఖ్య: 43
రెండవ సంవత్సరము

# ప్రేమ

దారి కాని దారిలో ఎదురు వస్తావ్
వేళ కాని వేళలో గుర్తుకు వస్తావ్
నాది కాని నీ మనస్సుని దోచుకునిపోతావ్
వ్రాయలేను ఏ కావ్యం
చెప్పలేను గుండెలో నువ్వు చేసిన గాయం ! (ప్రియుడు)

ఎప్పటికైనా విడనాడననిది ప్రేమ
ఎన్ని జన్మలకైనా వదలనది ఇష్క్
అనుక్షణం వెంట ఉండేది ప్యార్
భార్య భర్తల మధ్య చిరకాలం ఉండేది లవ్ (ప్రేమ)

ఆకాశంలో మబ్బులు ఏవైతే
కురిసే వర్షాన్ని నేను
మొలిచే మొక్కవు నీవైతే
పూసే పువ్వును నేను
చూసే కళ్ళు నీవైతే
వాటిలో నీటిని నేను (కళ్ల)

నీ కళ్ళలో కన్నీరులా జారి
మనస్సులో భావంగా మారీ
నీ ఊపిరిలో భావంగా మారీ
నీ ఊపిరిలో భావంగా శ్వాసగా [illegible]వ! (ప్రేమ)

నువ్వు ఎదురు చూసే చూపు
నా కనుల కోసమే అయితే
నువ్వు ఆలోచించే ప్రతి ఆలోచన
నా మనస్సుకోసమ్ అయితే
నా జీవితం నీకంకితం బావ (ప్రేమ)

# విలువలు

టి.జయమ్మ
యం.ఎ తెలుగు

1. ఉదయాన్నే మనం పలకరించే చిన్న
చిరునవ్వు ఒకరికి రోజంతా హాయిని
చేకూర్చాలే కాని, ప్రమాదాన్ని కాదు.
అందుకే ఈ రోజును ప్రారంభించు చిన్న "చిరునవ్వుతో" !

2. "చిరునవ్వు" అనేది ఎటువంటి
కష్టతరమయిన సమస్యను అయినా
తెరువ గల తాళం చెవి
దీన్నిఎప్పుడు నీతోనే
ఉంచుకోవాలి!

3. బడికి వెళ్ళడం మొదలయ్యాక తెలిసింది
ఆటల విలువ
కాలేజిలో చేరిన తర్వాతనే తెలిసింది
స్కూల్ విలువ
ఉద్యోగానికి వెళ్ళిన తర్వాత తెలిసింది
చదువు విలువ
పదవి విరమణ అయ్యాకే తెలిసింది
ఉద్యోగం విలువ
మరణానికి దగ్గరౌవుతున్నప్పుడు తెలిసింది
జీవితం విలువ.

4. ప్రాణం పైకి పోతుంది
దేహం కిందకు పోతుంది.
కానీ పేరు
శాశ్వతంగా మిగిలిపోతుంది.
ప్రాణాన్ని,దేహాన్ని కాపాడుకోవడం కన్న
"పేరును" నిలబెట్టుకొని దానికి
ఎటువంటి మచ్చరాకుండా కాపాడుకోవడం ముఖ్యం !

5. నీ కన్నీరు నీ కెంత విలువైనదో
అంతకన్న విలువైనది
నిన్ను ప్రేమించే వారి "కన్నీరు"
అనవసరమైన విషయాలకి వాటిని వృధా చేయకండి !

15

# ఒక మంచి పుస్తకం

యం.అరుణ

పి.జి ద్వితీయ సం MA తెలుగు

పుస్తకాన్ని తలదించి చదివితే
అది మనల్ని తలెత్తుకునేలా చేస్తుంది.

వెలుగుకు ఒక సూర్యకిరణం చాలు
అలాగే ఒక మంచి వ్యక్తిని తీర్చిదిద్దాలంటే
ఒక మంచి పుస్తకం చాలు

రావణ సంహారానికి రామ బాణమెట్టిదో
నిరుద్యోగతకు జయించడానికి ఒక
మంచి పుస్తకం చాలు

నీటి రుచి ఎడారిలో ఎలా ఉంటుందో
అలాగే ఒక మంచి పుస్తకంలోని
ప్రతి అక్షరం లో ఉంటుంది

పువ్వులలో పరిమళం వజ్రం లో కాంతి
ఒక మంచి పుస్తకంలోని ప్రతి అక్షరం
యొక్క గొప్పతనం దాచిన దాగవు

శిలని శిల్పంగా మార్చింది శిల్పి అయితే
ఒక మూర్ఖున్ని సమాజంలో మంచి వ్యక్తిగా తీర్చి దిద్దేధి ఒక పుస్తకమే.

వజ్రం ఎవరిని వెతకదు వజ్రం కోసం మనమే వెతకాలి అలాగే ఒక మంచి
పుస్తకంలోని ప్రతి అక్షరాన్ని చదివి
తన గమ్య స్థానం చేరి అందరు ఉన్నత స్థానం లో
నిలబడాలని నిరీక్షిస్తూ

మీ అరుణ ......

# అమ్మ ప్రేమ

ఆర్.కవిత
ఎం.ఎ.తెలుగు
ద్వితీయ సంవత్సరము

అమ్మాయి లేని జీవితం
అలలు లేని సముద్రం లాంటిది...!
కాని అమ్మ లేని జీవితం
సుర్యుడు లేని భూమి లాంటిది...!

చెరకు కన్నా తియ్యదయినది
తేనె కన్నా మధుర్యమైనది
అక్షయ పాత్ర కన్నా విలువైనది
ఒక్కటే అదే అమ్మ ప్రేమ...!

చీకటిలో తోడు వుండే నేస్తం...... అమ్మ!
చేయి పట్టి నడిపే నేస్తం..... నాన్న!!
సుఖ:దుఖలలో తోడు వుండే నేస్తం.... అన్న తమ్ముడు!!!
జీవితాంతము కలిసి వుండే నేస్తం.... భార్య, భర్త!!!!

అమ్మాయి ప్రేమ అందమైన అబద్ధం లాంటిది
అమ్మ ప్రేమ కఠినమైన నిజం లాంటిది
అమ్మాయి ప్రేమ హద్దులు దాటనిది
అమ్మ ప్రేమ ఎల్లలు దాటేది!

ఓ ఆశ.... బ్రతుకునిస్తుంది!
ఓ నమ్మకం ...... ధైర్యానిస్తుంది!!
ఓ గెలుపు ..... సంతోషన్నిస్తుంది!!!
నిండుగౌనీ జీవితంలో
వుండాలన్ని ఆశిస్తూ.....
మీ కవిత...




బి.బేబిరాణి,

యం.ఎ., తెలుగు

క్రమ సంఖ్య .25

రెండవ సంవత్సరము


# ఊహ

పున్నమిరోజు చంద్రున్ని చూడు
ఆ వెన్నెల్లో నేనుంటా
వేసవి రోజు సూరున్ని చూడు
ఆ వెలుతూరులో నేనుంటా
వర్షపు రోజు వానను చూడు
ఆచినుకులో నేనుంటా
చల్లని రోజు చలిని చూడు
ఆ మంచులో నేనుంటా
నీ కలలలో పరిశీలనా చూడు
ఆ కలలో నేనుంటా
నీ హృదయాన్ని తట్టిచూడు
ఆ హృదయంలో నేనుంటా

అనుక్షణం నీతోనే ఉంటా




ఎన్. చిన్న తిమ్మయ్య
యం.ఎ., తెలుగు
నెం. 42
రెండవ సంవత్సరము.


# చెలి

ఎవరూ నీవు అందమా చెప్పుమా
మదిన పలుకు భావమా, మురిపించుట భావ్యమా
సిరివెన్నల సిరల నుంచి జాలువారినా కవిత్వమా
గిరికన్నుల ధరుల నుంచి ప్రవహించే జలపాతమా
దివిసీమల లోననుండి దిగివచ్చిన అప్సరసవా
వినీలతల ఆవాలన విహరించే గాంధర్వ కన్యవా
రవివర్మ కుంచే నుండి ఉదయించిన రంగవల్లికవా
జక్కన ఉలినుండి మలచబడిన నవ శిల్పానివా
కాళిదాసు కలం నుంచి జన్మించిన కావ్యానివా
అన్నమయ్య గళం నుంచి వినిపించిన కీర్తనవా
ఎవరు నీవు అందమా చిరునగవుల చిత్రమా
నా మదిలోని కలల రూపమా – నీ చిరునామ చెప్పుమా
..... చెలి..

యం. మాధవి
ఎం.ఎ. తెలుగు
ద్వితీయ సంవత్సరము

# అమ్మకన్నా గొప్పేవరు ?

భాషంటేనే తెలియదు...
అమ్మ మనతో మాట్లాడగలదు.. మన మాటలు వినగలదు.
ఆమెకంటే భాషానిపుణులెవరు ?

ఆటలే రావు
అమ్మ మనతో ఆడగలదు... ఆడించగలదు.
ఆమెకంటే క్రీడాగురువులెవరు ?

ఆకలి అనే పదమే వినం
అమ్మ మనకు తినిపిస్తుంది... తాపిస్తుంది.
ఆమెంకటే సేవకులెవరు ?

కదలనే లేం
అమ్మ మనల్ని నడిపిస్తుంది... గెలిపిస్తుంది.
ఆమెకంటే మార్గదర్శి ఎవరు ?

ఎవరూ పరిచయం ఉండదు
అమ్మ చేయిస్తుంది.... ప్రపంచాన్ని చూపిస్తుంది.
ఆమెకంటే స్నేహితులెవరు ?

మనకు మనమే తెలియదు.. అమ్మ చెబుతుంది.
తన ముద్దుల బిడ్డవని... గారాల పట్టివని
ఆమెకంటే ఆత్మీయులెవరు ?

మన నవ్వులే ఆహారం, నడకలే ప్రశంసలు, ఎదుగుదలే
పదోన్నతులు... అమ్మకు మనమే సర్వస్వం
మన లక్ష్యాలే ప్రాణం, ధ్యేయాలే మార్గం, విజయాలే
సంతోషం.. అమ్మకు మనమే లోకం.
ఆమెకన్నా దైవమెవరు ?

అమ్మ ఆశలే ఊపిరిగా, ఆశయాలు తీరాలుగా
మంచి బిడ్డలవుదాం,
అమ్మకు అమ్మగా పుట్టి ఆరుణం తీర్చుకుందాం.



కె.శ్రీనివాసులు,
యం.ఎ., తెలుగు
నెం.33
రెండవ సంవత్సరము.

## నిన్నే ప్రేమిస్తా

కనుల కోలనులో కదలాడే
నీ ప్రతి బింబాన్ని చూసి మురుస్తూ
కాలం గడుపుతున్నాను
ఎల్లపుడు నీ ఆలోచన, నీజ్ఞాపకాలలో ..
నువ్వు రావని తెలిసినా .................
నీకోసం ఎదరుచూస్తూ ఉంటాను
నువ్వు నాయదుట లేకున్నా .................
నిన్నూ చూస్తూనే ఉంటాను
నీకు నేను గుర్తుకు రాకపోయిన
నీ గురించే ఆలోచిస్తూ ఉంటాను
నీ హృదయాన్ని గాయపరిచినా
నిన్నూ నా మనసులోనే కొలువుంచుతాను
నువ్వు నన్ను వీడిపోయిన
నీ కోసం వేచి వుంటాను ..............

"మేఘన"

# మిత్ర బంధం

ఎ.రాధిక
ద్వితీయ సంవత్సరం
యం.ఎ.తెలుగు

1. అదృష్టం అమ్మ
ఆదర్శం నాన్న
అవకాశం భార్య
ఆలోచన లవర్
అప్యాయత అన్న
బట్ అమృతం స్నేహితుడు

2. తాను కష్టాల సముద్రంలో మునుగుతున్న
తన వారి సుఖల తీరానికి చేర్చదానికి
ప్రయత్నించే వాడే నిజమైన స్నేహితుడు

3. స్నేహం ఒక భావం
భావం ఒక జీవం
జీవం ఒక ప్రాణం
ప్రాణం ఒక రూపం
ఆ రూపానికి ప్రతిరూపం నీ స్నేహం

# నేస్తం యొక్క గొప్పతనం

భాషకన్న గొప్పది భావం
భావం కన్న గొప్పది అభిమానం
అభిమానం కన్న గొప్పది ఆశ
ఆశ కన్న గొప్పది ఆనందం
ఆనందం కన్న గొప్పది ఆత్మాభిమానం
అది ఉండాలంటే నువ్వు కలకాలం ఓ నేస్తమా!
నీ కళ్లల్లో నుంచి కారే కన్నీరు
చుక్కలో నేను ఉన్నాను నేస్తమా
నేను నీ కంట్లో దాచుకుంటావో
కన్నీరుగా మారి నేలపై పడతావో
నీ ఇష్టం నేస్తమా
మాటలతో పుట్టి చూపులతో మొదలై ఏది కాదు
స్నేహం మనస్సులో పుట్టి మట్టిలో కలిసేంత
వరకు తోడుగా ఉండేది స్నేహం.
నలుగురిలో నువ్వు ఉన్న నీలో నిన్ను లేకుండా చేసేది ప్రేమ
నలుగురిలో నువ్వు లేకున్న నాకంటూ
నేను ఉన్నానని ధైర్య చెప్పేది నేస్తం...

కె. అరుణ,
ఎం.ఏ., తెలుగు 2వ సం॥

# ఆత్మ ధైర్యం

సి.చంద్రలేఖ
ద్వితీయా సంవత్సరం
యం.ఎ.తెలుగు

నీ అద్దం
నిన్ను ప్రశ్నించక ముందే సమాధానం
తెలుసుకో
నీ నీడ నిన్ను వదిలేయక ముందే
వెలుగులోకి వచ్చేయి
మళ్ళీ చెప్తున్న
కన్నీళ్ళు కారిస్తే కాదు
చెమట చుక్కను చిందిస్తేనే చరిత్రను
రాయ గలవని తెలుసుకో
చదివితే ఇవి పదాలు మాత్రమే
ఆచరిస్తే
అస్త్రాలు – చందు

# అమ్మ నాన్న ప్రేమ

జె. లీలావతి
ద్వితియా సంవత్సరం
యం. ఎ. తెలుగు

తొమ్మిది నెలలు చీకటిని ఛేదించి మన జీవితానికి వెలుగు ప్రసాదిస్తుంది
అమ్మ
ఇరవైయ్యేలు విద్య బుద్దులు నేర్పించి విజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు
నాన్న
కనులు తెరిచేవరకు కడుపులో పెట్టుకొని కాపాడుతుంది అమ్మ
కాళ్ళ మీద నీలబడే వరకు కను పాపాల కాపాడుతాడు నాన్న
రక్తాన్ని పాలుగా మార్చి పోషిస్తుంది అమ్మ
ఎంతటి కష్టాన్ని అయిన ఆనందంగా భరిస్తు బిడ్డలకి సంతోషాన్ని
పంచుతాడు నాన్న
తాను ఆకలితో వున్న తన బిడ్డల కడుపు నింపుతుంది అమ్మ
అప్పుచేసి అయిన పిల్లల భవిష్యత్తుని అందంగా మలచాలి అనుకుంటాడు
నాన్న

లీలా

# ప్రకృతి పల్లె అందం

కె. గోపాల్
యమ్.ఎ తెలుగు,
ద్వితీయ సంవత్సరం.

1. చిగురించిన చిరు కొమ్మల మది.నుండి
చిలకరించిన సప్త వర్ణాల కాంతి నుండి
విరబూసిన పసిడి రేకుల పుష్పమా
వికసించు వాలుజడలో ఓ ప్రకృతి అందమా!

2. వర్షించవ నీలి మేఘమా
ఇది నీకు న్యాయమా
మాతో దోబుచులాడుట భావ్యమా
పవనుని కరుణించుమని కోరుమా
మా మొర ఆలకించుమని వేడుమా
మా నీటి వ్యథలను తీర్చ నీ పన్నీటి
వర్షపు జల్లులను కురిపించుమా!

3. అందం కొవ్వొత్తిలాంటిది
ప్రేమ దీపం వంటిది
అది ఆరకుండా
కాపాడేది స్నేహం!

4. పల్లె అంటే అందం పచ్చని పంట పొలాలు
కల్మషం లేని మనుష్యులు ఏటి గట్టు వెంట జానపదాలు
బడిలో నేర్పిన జీవిత పాఠాలు
బాబాయ్,పిన్ని,వదిన,అన్న య్య అనే
ఆప్యాయపు పిలుపులు
అమ్మ నాన్నంటే భయం,గౌరవం
అన్నింటి కంటే మించి
మేటి తెలుగు సాంప్రదాయాలు!

5. అద్భుతం జరగడం కోసం
ఎదురుచూడకు
నీకే అద్భుతాన్ని సృష్టించే
శక్తి ఉందన్న మరవకు !

# <u>మిత్రమా</u>

వి.మాలతి
యం.ఎ.తెలుగు
ద్వితియ సంవత్సరం

1. నీవు భరించలేనంత ఇష్టాన్ని [illegible] దోసిళ్ళలో పట్టి
   నిన్ను అభిషేకిద్దామనుకున్నాను
   కాని నీ ఊపిరి అందనంత వేగంలో ఉన్నావు

2. శక్తిని వేగాన్ని కొలిచే యాంత్రిక శక్తి భగవంతుడు నాకివ్వలేదు
   నా ఇష్టాన్ని కొలిచే మానసిక శక్తి  భగవంతుడు నాకివ్వలేదు

3. నిన్ను కొలవగల యాంత్రిక శక్తి కోసం అన్వేషిస్తున్నాను
   నీ వేగం తగ్గకతప్పదు కానీ అప్పటికే వాడిన నా
   దోసిట పూలు చూసి ఆవహిస్తుంది ....... భరించలేని నిరాస్తకత

మరి మన మధ్య స్నేహ బంధం ఎలా? ఒక్క క్షణం
ఆలోచిస్తావా ........... లేక సమయం సరిపోదా?

యం.నరేష్
ఎమ్.ఎ.తెలుగు
ద్వితీయ సంవత్సరం

# నేస్తమా

నేస్తమా ఓ నేస్తమా
ఈ మూడు అక్షరాలలో ఉండే అర్థం
ప్రపంచానికి తెలుసూ!

సముద్రానికి అలలు ఎంత ముఖ్యమో
కోకిలకి గానం ఎంత ముఖ్యమో
నెమలికి  నాట్యం ఎంత ముఖ్యమో
మనిషికి నేస్తము అంతే ముఖ్యం

సముద్రానికి అలలు నిలకడగా ఉండవు
బంధాలు జీవితానికి నిలకడగాఉండవు
మనిషి మాట నిలకడగా ఉండవు
కాని స్నేహం అనే పదం మాత్రం చిరకాలం నిలకడగా
ఉంటుంది.

# స్త్రీల కవితలు

ఆర్. మహేష్
ద్వితియా సంవత్సరం
యం.ఎ.తెలుగు

1. స్త్రీల యొక్క అందచందాలను వర్ణిస్తుంటే
తెలుగు కవులు పిచ్చోళ్ళనుకున్నా, కానీ
నేను కూడా ఒక పిచ్చికవినై పోయా
నీ కళ్ళు నీ అందం చూసి ............

2. ఓ కలువ పువ్వు కన్నులు కలదానా
చామంతి పువ్వలా మారి నీ కురులలో నేనుండన
నీ దారహాస నవ్వులు చాలు భువినైన గెలవన
పసిడి మువ్వలు అల్లి కాలి గొలుసు కడతా
రెండు మువ్వలుడిపడితే నా కంటి పాపలు పెడతా
నిను దీపమల్లె కాపుకాచి కడలల్లే మారుతా .....

3 డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలు
కాని గుణం సంపాదించడానికి ఒక్కటే మార్గం...........అదే మంచి మార్గం

4 కదలని బొమ్మకు కవితలు చెప్పిన ఒక్కటే
మారని మనిషికి నీతులు చెప్పిన ఒక్కటే

## చెలియ ప్రేమ:

తొలి చూపులో
నిన్ను చూచిన ఆక్షణం
నన్ను నేను మరిచిపోయాను
అదృష్టం అమాంతం
అలుముకున్నట్లు
నీ నవ్వులు పువ్వులై
నన్ను అల్లుకున్నాయి.
ముందుగా నిన్ను నేను చూశానో
నన్ను నీవే చూశావో
అర్థం కాని ఆ
అర లిప్తంలో
శ్రీగంటి చూపులో
ఎన్నడు పొందని
పొందలేని
ఆప్యాయతను రుచి చూపించావు
ప్రతిగా ఏమిచ్చి
నిరూపించుకోను
నిత్యం నిన్ను
మౌనంగా ఆరాధించడం తప్ప!!

*...యన్. బిందు.*
*ఎం.ఏ., తెలుగు 2వ సం॥*

# స్నేహబంధము

ఈ.పక్కీరమ్మ
ఎం.ఎ తెలుగు
ద్వితీయ సం,,

1. జీవితం అను లైబ్రరీలో
అనుభవం అను బుక్‌లో
పరిచయం అను పేజీలో
ఫ్రెండ్ అను లైన్‌లో
నాకు కనీసం ఒక అక్షరంగా
నన్ను గుర్తించుకో మిత్రమా

2. కలలు కలలని మరచిపోదు
ఊపిరి శ్వాసని మరచిపోదు
వెన్నెల చంద్రున్ని మరచిపోదు
నా మనసు నీ స్నేహాన్ని మరచిపోదు నేస్తమా!

3. మనసులు అలసిన వేళ
మౌనం దరిచేరే వేళ
చల్లని చంద్రుని నీడలో
తీపి జ్ఞాపకాల ఒడిలో
నిదురపో మిత్రమా!

4. జారిపోకు మేఘమా జల్లు కురిసే వరకు
వాడిపోకు పుష్పమా వసంతం వచ్చే వరకు
నన్ను మరచిపోకు మిత్రమా
మన స్నేహం ఉన్నంత వరకు

5. మనసు మారుతుంది ఒక మాటతో
కల చెదురుతుంది ఒక మెలుకువతో
ప్రేమ విడిపోతుంది ఒక అనుమానంతో
జీవితమే మారుతుంది ఒక మంచి స్నేహితునితో
అని చెబుతుంది స్నేహం

6.నేస్తమా అని పలకరించే హృదయం నీకుంటే
నీ స్నేహానికి నేను
చిరకాలం తోడుంటాను నేస్తమా!

7. దేవుడు రూపాన్నిస్తే
నాన్న ప్రాణం పోస్తాడు
అమ్మ జన్మనిస్తుంది
అన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు బంధాలను పెంచుతారు.
భర్త తోడునిస్తే
భార్య జీవితం మీద భరోసానిస్తుంది.
గురువు చదువునిస్తే
స్నేహితులు ఆప్యాయతను ఇస్తే
మనం మన విలువలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నించాలి

8. ఓ నేస్తమా ---------
నీవెందుకు నన్ను కలిశావు
నా మనసులో అలజడిని సృష్టించేందుకా!
నువ్వు మళ్ళీ ఎందుకు దూరమౌతున్నావ్
నా మనసును నీతో తీసుకెళ్ళేందుకా!

9. నా కన్ను రెప్పల చాటున
కలవై నీవు ఒదిగి ఉంటే
నీవు లేవన్న దిగులు
నీకెందుకు నేస్తమా!

10. ఎడారికి ఇసుక ఎంత అవసరమో !!
ఆకాశానికి తారలు ఎంత అవసరమో
అలాగే నీ స్నేహము
నాకు అంతే అవసరము.



ఎ.మహేష్
యం.ఎ., తెలుగు
రెండవ సంవత్సరము.

# నీ స్నేహం

1. చిరునవ్వు లాంటి నీ స్నేహం నాకు దేవుడు ఇచ్చిన వరం
నీ స్నేహం అంతులేనిది, అతీతమైనది, స్వార్థం లేనిది
అలాంటి నీ స్నేహం ఎప్పటికి నాకు ఇలాగే ఉండాలని
ఆశిస్తూ ............ నీ నేస్తం

2. మంచి మిత్రులు
ఒకరికొకరు రక్షణగా ఉంటారు
అప్త మిత్రులు
ఒకరి నొకరు అర్థం చేసుకుంటారు
కాని
నిజమైన మిత్రులు
కలకాలం నిలిచి ఉంటారు
అది భావానికి దొరకనిది
కాలానికి అతీతమైనది
దూరానికి అందనిది.

3. పేద, ధనిక చూడనిది,
కుల, మత బేధం లేనిది,
బంధుత్వం కన్న గొప్పది
"స్నేహం" ఒక్కటే.

4. స్నేహం కొసం ప్రాణమివ్వడం
కష్టమేమీ కాదు. అంతటి
త్యాగం చేసే స్నేహితుడి
పొందటమే కష్టం

# మిత్రులందరికీ శుభోదయం!!

బి.పుణ్యవతి
ఎం.ఎ.తెలుగు
ద్వితీయ సంవత్సరం

(ఎ) "మన చుట్టూ ఉండే విషయాలు
ఎన్నటికీ మెరుగు పడవు.
అవి ఎప్పుడూ ఒకేలా ఉంటాయి.
వాటిలో మనం తెచ్చిన మార్పుల ద్వారా
మనమే పరిణితిని పొందుతాం"....

(బి) "మన నిత్య జీవితంలో మూడు రకాల
వ్యక్తులను ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి
1. నిన్ను కష్టాల నుండి రక్షించిన వారిని..
2. నీవు కష్టాలలో ఉన్నప్పుడు వదిలేసిన వారిని
3. నిన్ను కష్టాలలోకి నెట్టిన వారిని".....

(సి) "కన్న వారు నడిచేటప్పుడు
కార్లలో తిప్పేవారి కంటే,
మంచాన పడ్డప్పుడు కంటికి రెప్పలా
చూసుకునే వారే ఎంతో గొప్పోళ్ళు"....

(డి) "లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని,
లక్ష్య సాధనలో సైతం చూపించా
విజయ రహస్యమంతా అదే"....